హైదరాబాద్ వార్త



## చాక్లెట్ ఇచ్చి థ్యాంక్స్ చెప్పిన ట్రాఫిక్ పోలీసులు

హైదరాబాద్, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త : నిబంధనలు ఉల్లంఘించే వాహణదారులపై ఎప్పుడూ చలాన్లు విధించే ట్రాఫిక్ పోలీసులు ఇప్పుడు నిబంధనలు పాటించే వారిపై దృష్టి పెట్టారు. వారిని పట్టుకొని నోరు తీపి చేసి థ్యాంక్స్ చెబుతున్నారు. తలకు హెల్మెట్, బండికి నెంబర్ ప్లేట్, కార్లో వెళ్తున్నవారు సీటు బెల్టు..ఇలా ట్రాఫిక్ రూల్స్ పాటిస్తున్న వాహనదారులకు ట్రాఫిక్ పోలీసులు చాక్లెట్ ఇచ్చి థ్యాంక్స్ చెప్పారు. హెల్మెట్ పెట్టుకోవడమే కాదు దానికి బెల్టు కూడా పెట్టుకోవాలని సూచించారు. ఎల్బీనగర్ ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో వెహికల్స్ నడుపుతున్న వారికి ట్రాఫిక్ రూల్స్‌పై అవగాహన కల్పిస్తూ ఇలా చాక్లెట్లు అందించారు. ట్రాఫిక్ రూల్స్ ఉన్నవి మన క్షేమం కోసమేనని వాటిని పాటిస్తూ మనతో పాటు తోటి వారికి ఇబ్బందులు కలగకుండా చూసుకునే బాధ్యత ప్రతి పౌరుడుపై ఉందని ఎల్బీనగర్ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ వెంకటేశ్వర్లు తెలిపారు. రోడ్డు సేఫ్టీ వీక్‌లో భాగంగా ప్రజల్లో అవగాహన కల్పించడానికి ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆయన వెల్లడించారు. ట్రాఫిక్ పోలీసులు పాటలు సైతం పాడుతూ అవేర్నెస్ కల్పించారు.

# "విద్యుత్"తో జరభద్రం!

**ఎండాకాలం గోదాములు ఇండ్లలో జాగ్రత్తలు తప్పనిసరి**

**అదనపు లోడ్ పడకుండా ఏర్పాట్లు**

**షార్ట్ సర్క్యూట్ నివారణకు ముందస్తు చర్యలు**

**రెండేళ్లకోసారి విద్యుత్ తీగల తనిఖీ చేయాల్సిందే**

హైదరాబాద్, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త: ఎండలు మండిపోతున్నాయి. ప్రతిఇంట్లో కూలర్లు, ఏసీల వాడకం ప్రాంరభమైంది. తక్కువ ధరలకే మార్కెట్‌లో లభిస్తున్న ఏసీలు, కూలర్లు, ఫ్రిజ్‌లను వాడేందుకు ప్రజలు ఆసక్తి చూపుతుంటారు. ధర తక్కువగా ఉన్న విద్యుత్ పరికరాల వాడకంతో షార్ట్ సర్క్యూట్ జరిగే అవకాశాలున్నాయని హెచ్చరిస్తున్నారు. ఎలక్ట్రికల్ నిపుణులు. వేసవికాలంలో షార్ట్ సర్క్యూట్స్ విద్యుత్ ప్రమాదాలు అధికంగా జరుగుతుంటాయి. మండుతున్న ఎండలకు మంటలు చెలరేగే అవకాశాలు ఎక్కువేనని, కాస్త జాగ్రత్తలు తీసుకుంటే విద్యుత్ ప్రమాదాలు జరగకుండా చూసుకోవచ్చునని విద్యుత్‌శాఖ తనిఖీ అధికారులు తెలుపుతున్నారు. ఎండకాలంలో గోదామలు, ఆఫీసులు, ఇళ్లలో విద్యుత్ ప్రమాదాలు జరగకుండా పలు జాగ్రత్తలు తీసుకోల్సిందేనని పేర్కొంటున్నారు. వేసవిలో ప్రమాదాలు ఎక్కువగా వాణిజ్య కేంద్రాలు, దుకాణాలు, బహుళ అంతస్తులు, గోదాముల్లో జరుగుతుంటాయి. మాల్స్, షాప్స్ మూసివేసేముందు పూర్తిగా విద్యుత్ సరఫరా నిలిపి వేయాలని అధికారులు సూచిస్తున్నారు. ఏటా ఇళ్లు, కార్యాలయాల్లో విద్యుత్ వైరింగ్ సిస్టమ్ లైసెన్స్ తీసుకున్న టెక్నిషియన్లతో తనిఖీ చేయించుకుంటే ప్రమాదాలు నివారించవచ్చు. చాలా వరకు ఏళ్ల తరబడి విద్యుత్ తీగలు మార్చకుండా, స్విచ్ బాక్స్‌లు పాతవే వాడుతుంటంతో షార్ట్‌సర్క్యూట్ జరిగే ప్రమాదాలున్నాయని విద్యుత్ అధికారులు తెలుపుతున్నారు.



**వైరింగ్‌లో జాగ్రత్తలు..** విద్యుత్ వైరింగ్ చేయించేటప్పుడు పూర్తిగా ఐఎస్ఐ ప్రమాణాల సామాగ్రినే ఉపయోగించాలి. ఏవస్తువు వాడేందుకు ఎంత విద్యుత్ అవసరపడుతుందో తెలుసుకుని అందుకు అనుగుణంగా ఏర్పాటు చేసుకోవాలి. ఉదాహారణకు 10యాంప్స్ విద్యుత్ వినియోగించే చోట 20యాంప్స్ విద్యుత్ బారం పడే పరికరాలు ఉపయోగిస్తే తీగలు కాలిపోయే అవకాశం ఉంది. ఇళ్లలో, ఆఫీసుల్లో అవసరమున్న మేరకు తగిన తోడ్ ఉన్న విద్యుత్ తీగలు ఉపయోగించాలి. నాసిరకం పరకరాలు వాడటం వల్ల విద్యుత్ వృధా అవుతుందని గుర్తించాలి. ఇన్సులేషన్ పటిష్టంగా ఉండేలా చూసుకోవాలి. ప్రతిఇంట్లో చిన్న వాణిజ్య భవనాల్లో న్యూట్రల్ పరికరాల కోసం సరిపడితంగ ఎర్త్ ఎలక్ట్రోడ్ ఏర్పాటు చేసుకోవాలి. భూమిలోని తేమ, ఉష్ణోగ్రతపై ఎర్తింగ్ సిస్టమ్ ఆదారపడుతోంది. ఎండాకాంలో రక్షణ పరికరాలు సరిగ్గా పనిచేయాలంటే ఎర్తింగ్‌ను సరైన పద్దతిలో ఉంచేందుకు నీరు దొడ్డు ఉప్పు ఉపయోగించాలి. గృహాలు, కార్యాలయాల్లో విద్యుత్ వాడేందుకు పిన్నులు, ప్లగ్‌లు, సాకెట్లను మాత్రమే ఉపయోగించాలి. ఒకే స్విచ్‌బోర్డ్‌కు ఎక్కువ ప్లగ్‌లు ఉపయోగించడంతో లోడ్ పెరుగుతుంది. ఇళ్లలో కొత్తగా విద్యుత్ ఉపకరణాలు పెట్టేందుకు అవసరమైన కనెక్టడ్ లోడ్ ఉందో లేదో చూసుకోవాలి. అందుకు తగినట్లు వైరింగ్ ఏర్పాటు తర్వాతే ఏసీలు, వాటర్స్‌హీటర్స్, మైక్రో ఓవెన్ ఇతర ఎలక్ట్రిల్ వస్తువులు ఉపయోగించాలి.

**లోడ్‌కు తగ్గట్టు విద్యుత్‌వాడకం ఉండాలి..** • విద్యుత్ కనెక్షన్ ఉన్నచోట లోడ్ అనుమతి వరకే వినియోగించాలి • పాత విద్యుత్ తీగలున్నా లోడ్ పెరిగితే విద్యుత్ ప్రమాదాలకు ప్రమాదం ఉంటుంది • విద్యుత్ వైర్లు ఎండలో లేకుండా చూసుకోవాలి • ఎండ వేడికి తీగలపై ఉన్నరబ్బర్ మెత్తబడి ప్రమాదాలు జరిగే అవకాశం ఉంటుంది • గృహాలు ఆఫీసుల్లో విద్యు త్ పనులు లైసెన్స్ కలిగిన కాంట్రాక్టర్‌తో చేయించుకోవాలి • తరుచూ తనిఖీలు నిర్వహిస్తుండాలి • ఎర్తింగ్ సక్రమంగా ఉండేలా చూసుకోవాలి • ఏదైనా షార్ట్‌సర్క్యూట్ జరిగితే ఎర్తింగ్ ఉండటం వల్ల ఎంసీపీ ట్రిప్ అవు తుంది • విద్యుత్ వైరింగ్‌ను 4.చ.మిల్లీ మీటర్ మందం కలిగిన తీగలు, విద్యుత్ స్విచ్ బాక్స్‌లు మాత్రమే వినియోగించుకోవాలి • అతుకులు లేని విద్యుత్ తీగలు వాడాలి • అతుకులు గల విద్యుత్ తీగలు వాడితే విద్యుత్ సరఫరాలో భారం పెరిగినప్పుడు స్పార్క్స్ వచ్చి విద్యుత్ ప్రమాదాలకు కారణమవుతాయి.





## ప్రశాంత్ నగర్ పారిశ్రామిక వాడలో భారీ అగ్నిప్రమాదం

బాలానగర్ డివిజన్ పరిధిలోని ప్రశాంత్‌నగర్ పారిశ్రామికవాడలో ఆదివారం రాత్రి భారీ అగ్నిప్రమాదం సంభవించింది. ఈ ప్రమాదంలో నాలుగు స్క్రాప్ దుకాణాలు, ప్లాస్టిక్ పరిశ్రమలతో పాటు దుకాణాల పక్కనే నిలిపి ఉన్న లారీ, ఒక కారు అగ్నిప్రమాదంలో పూర్తిగా దగ్ధమయ్యాయి. ఈ ప్రమాదంలో భారీగా ఆస్తి నష్టం జరిగినట్లు అధికారులు అంచనా వేస్తున్నారు. సమాచారం అందుకున్న డీఆర్ఎఫ్ బృందాలు, పోలీసులు రంగంలోకి దిగి మంటలను అదుపులోకి తీసుకొచ్చారు. కాగా ప్రమాదానికి గల కారణాలు తెలియాల్సి ఉంది. ఈ ఘనటపై కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. అయితే అగ్నిప్రమాదం వల్ల ఎవరికీ ఎలాంటి హాని జరగలేదని తెలిపారు. (ప్రభాతవార్త - మూసాపేట)

## ప్రీతి మృతికి వ్యతిరేకంగా విద్యార్థి సంఘాలు పెద్ద ఎత్తున నిరసనలు

➡ ర్యాగింగ్ భూతాన్ని అరికట్టడానికి ప్రభుత్వం నిర్ధిష్టమైన చర్యలు చేపట్టాలి

➡ ప్రీతినాయక్ నివాళి కార్యక్రమంలో డాక్టర్ దిడ్డి సుధాకర్ డిమాండ్

**కాకతీయ విశ్వవిద్యాలయంకు చెందిన మెడికల్ విద్యార్థి మృతికి వ్యతిరేకంగా సోమవారం ఆనేక విద్యార్థి సంఘాలు పెద్ద ఎత్తును ఉద్యమించాయి. నిజాం కళాశాలకు చెందిన పిడిఎస్‌యు విద్యార్థులు కళాశాల గేటు ఎదుట పెద్ద ఎత్తున నిరసన ప్రదర్శన చేపట్టారు. అలాగే ఎన్ఎస్‌యుఐకి చెందిన విద్యార్థులు నిజాం కళాశాల ఎదుట ప్రీతి మరణానికి కారణమైన సైఫ్ దిష్టిబోమ్మను దగ్ధం చేశారు. అలాగే ఎఐఎస్ఎఫ్, ఎఐవైఎఫ్‌కు చెందిన కార్యకర్తలు సైఫా దిష్టిబోమ్మను దగ్ధం చేసి పెద్ద ఎత్తున నిరసన తెలిపారు. నిజాం కళాశాలకు చెందిన ఎబివిపి విద్యార్థులు తరగతులను బహిష్కరించి బంద్ కార్యక్రమంలో పాల్గొని బషీర్‌బాగ్‌లోని నిరసన ప్రదర్శన నిర్వహించారు. అనంతరం ప్రభుత్వ దిష్టిబోమ్మను దగ్ధం చేశారు.**

సైఫాబాద్, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త: ఈవ్ టీజింగ్, ర్యాగింగ్ కిరాతకాలకుక బలైన విద్యార్థినీలు, ప్రీతినాయక్ ఆత్మకు శాంతి చేకూరాలని ఆమ్ ఆద్మీ పార్టీ సోమవారం రాత్రి ట్యాంక్‌బండ్ వద్దగల డా.బి.ఆర్.అంబేద్కర్ విగ్రహం ఎదుట కోవోత్తులు వెలగించి ఘనంగా నివాళులు అర్పించింది. ఈ సందర్భంగా ఆమ్ ఆద్మీ పార్టీ తెలంగాణ రాష్ట్ర కోర్ కమిటి సభ్యుడు డాక్టర్ దిడ్డి సుధాకర్ మాట్లాడుతూ ర్యాగింగ్ భూతాన్ని కట్టడి చేయడంలో కళాశాలల యాజమాన్యాలు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలం చెందాయని ధ్వజమెత్తారు. రాష్ట్ర ప్రభుత్వం అట్టడుగు స్ధాయి నుంచి నిర్మూలించడానికి నిర్మాణాత్మక చర్యలు తక్షణమే చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. ర్యాగింగ్ మూలానే కాకతీయ విశ్వవిద్యాలయం మెడికల్ పిజి విద్యార్థిని ప్రీతినాయక్ ఆత్మహత్యాయత్నానికి పాల్పడి ఐదు రోజులపాటు మృత్యువుతో పోరాడి కన్నుమూసిందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. సమాజం యువ వైద్యురాలిని కోల్పోవడం బాధకరంగా ఉందని, విచారం వ్యక్తం చేశారు. ఇటీవల కాలంలో ర్యాగింగ్ వల్ల ఆనేక కళాశాలలో విద్యార్థులు ప్రాణాలను కోల్పోవడం జరుగుతున్నదని, ఆనేకం వెలుగులోకి రాలేదన్నారు. విద్యా సంస్థల్లో ర్యాగింగ్‌ను అరికట్టెందుకు స్ధానిక పోలీస్ స్టేషన్ నుంచి పోలీస్ ఇన్‌స్పెక్టర్‌ను కూడా సభ్యుడిగా చేర్చాలని, ర్యాగింగ్‌కు పాల్పడిన విద్యార్థులను శాశ్వతంగా కాలేజీ నుంచి తొలగించాలని, వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని, ప్రీతి లాంటి సంఘటనలు తిరిగి పునరావృత్తం కాకుండా ప్రభుత్వం పటిష్టమైన చర్యలు చేపట్టాలని సుధాకర్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆమ్ ఆద్మీ పార్టీ కోర్‌కమిటి సభ్యులు రాముగౌడ్, మహిళా విభాగం అధ్యక్షురాలు ఆఫస, నేతలు టి.రాకేష్, గఫ్ఫార్, పరీరక్షణ్, రమేష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



కోవోత్తుల ప్రదర్శనలో మాట్లాడుతున్న డాక్టర్ దిడ్డి సుధాకర్

## ఆదాయ పన్ను శాఖ కమిషనర్ కార్యాలయం ఎదుట ధర్నా




కమిషనర్ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న సిపిఎం కార్యకర్తలు

సైఫాబాద్, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త: కేంద్ర ప్రభుత్వం సంపన్నులకు రాయితీలు ఇస్తూ పేదలపై పన్నుల భారాన్ని మోపడాన్ని నిరసిస్తూ ఆనేక మంది సిపిఎం కార్యకర్తలు సోమవారం బషీర్‌బాగ్‌లోని ఆదాయ పన్ను శాఖ కార్యాలయం ఎదుట నిరసన ప్రదర్శ నిర్వహించారు. సిపిఎం కేంద్ర కమిటి ఈ పన్నులపై దేశ వ్యాప్తంగా నిర్వహిస్తున్న ఆందోళనలో భాగంగా నగర సిపిఎం ఈ నిరసన కార్యక్రమాన్ని చేపట్టింది. ఈ సందర్భంగా సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు డి.జి.నరసింహారావు, నగర కార్యదర్శి ఎం.శ్రీనివాస్ మాట్లాడుతూ దేశంలో సంపన్నుల సంఖ్య రోజురోజుకు పెరిగిపోతున్నదని ఇందుకు కారణం కేంద్ర ప్రభుత్వం వారికి భారి ఎత్తున పన్ను మినహాయింపులు ఇవ్వడం, రద్దు చేయడమేనని ఆరోపించారు. తక్షణమే వారిపైన సంపద పన్ను వేయాలని డిమాండ్ చేశారు. ఆహార సరుకులు, నిత్యావసరాలు, ఔషదాలపై జిఎస్టీ విధించడం కారణంగానే సామాన్యులపై తీవ్రమైన భారం పడుతున్నదని తక్షణమే వీటిపై జిఎస్టి రద్దు చేయాలని కోరారు. కేంద్ర బడ్జెట్‌లో గ్రామీణ ఉపాధి హామీ పథకంకు నిధులు తగ్గించడం అన్యాయమని, వెంటనే పెంచాలని, కూలీ రేట్లు కూడా పెంచాలని, రేషన్ షాపుల్లో 5 కేజీల ఉచిత బియ్యం ఇవ్వడంతోపాటు మరొ ఐదు కిలోలు సబ్సీడి బియ్యం పంపిణిచేయాలని. దేశ సంపదను కోల్లకోడుతూ కుంభకోణాలకు పాల్పడుతున్న అదానీ వ్యవహారంపై విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. ప్రధాని నరేంద్రమోదీ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై మరో స్వాతంత్ర్య పోరాటం తప్పదని వారు హెచ్చరించారు. ఈ నిరసన ప్రదర్శనలో సిపిఎం నాయకులు కే.నాగలక్ష్మి, ఎం.మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## బలిదానాల త్యాగాల ఫలితమే తెలంగాణ ఆవిర్భావం: కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

**అది మరిచి కెసిఆర్ కుటుంబ పాలన సాగిస్తున్నారు**




వెంగళరావునగర్‌లో జరిగిన ప్రజా గోస బిజెపి బరోస కార్యక్రమంలో పాల్గొన్న కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి

యూసుఫ్‌గూడ, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త : ఎందరో బలిదానాల త్యాగాల ఫలితమే తెలంగాణ ఆవిర్భావం అనీ వాళ్ళందరిని మరిచి కేసీఆర్ కుటుంబ పాలన సాగిస్తున్నారని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. వెంగళరావునగర్‌లో ప్రజా గోస బిజెపి బరోసా కార్నర్ మీటింగ్ సమావేశం డివిజన్ బిజెపి అధ్యక్షులు నందకాశీ విజయ్‌కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. నాగరాజు గౌడ్, శక్తికేంద్రం 166,168,170 బూతులలో సమావేశం జరిగింది. ఈసందర్భంగా మంత్రి కిషన్‌రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం మోసపూరితమైన మాటలతో మాయమాటలతో ప్రజలను తప్పుడు వాగ్దానాలతో మోసం చేసి అధికారంలోకి వచ్చి 9సంవత్సరాలు కావోస్తున్న ఎటువంటి అభివృద్ధి తెలంగాణలో జరుగలేదని అన్నారు. ఎందరో బలిదానాలతో త్యాగల ఫలితంగా తెలంగాణ సాదించుకుంటే కేసీఆర్ కుటుంబం మాత్రమే లబ్ధిపొందం జరిగిందన్నారు. రాబోయే ఎన్నికల్లో ప్రజలందరు ఏకమై కేసీఆర్‌కు గట్టి బుద్ధి చెప్పాలని ప్రజలను కోరారు. ఈకార్యక్రమంలో దీపక్‌రెడ్డి, బూత్ అధ్యక్షులు రవికుమార్, ఉపేందర్, షాబాద్ ఆలీ, సుప్రియ గౌడ్, కుంబాల గంగరాజు, కాలేరు రవిందర్, రూప, చింతల శివకుమార్, జబ్బార్, శ్రీధర్, నర్మద తదితరులు పాల్గొన్నారు.

## గాజులరామారం గ్రామంలో అక్రమ నిర్మాణాల కూల్చివేత



జీడిమెట్ల, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త: కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం డివిజన్ పరిధిలోని గాజులరామారం గ్రామంలోని ప్రభుత్వ స్థలంలో చేపట్టిన అక్రమ నిర్మాణాలను సోమవారం రెవెన్యూ అధికారులు కూల్చివేశారు. గాజులరామారం హనుమాన్ మందిరం వెనుక భాగంలోని సర్వే నెంబర్342/1 ప్రభుత్వ స్థలంలోని 45 గదులను, చిల్లా సమీపంలోని 20గదులను రెవెన్యూ అధికారులు తొలగించారు. ప్రభుత్వ స్థలాలను కబ్జాచేసి అక్రమంగా నిర్మాణాలు చేపట్టిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరించారు.

## మీ విజయాలు యువక్రీడాకారులకు ఆదర్శం

**శాట్స్ చైర్మన్ ఆంజనేయగౌడ్**



మాస్టర్‌అథ్లెట్స్‌ను సన్మానిస్తున్న చైర్మన్ ఆంజనేయగౌడ్ తదితరులు

హైదరాబాద్, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త: వయోభారాన్ని లెక్క చేయకుండా క్రీడల్లో పాల్గొని రాష్ట్రానికి పతకాలు సాదించడం గర్వకారణమని మీ విజయాలు భవిశ్యత్ క్రీడాకారులకు సూర్తినిస్తాయని శాట్స్ చైర్మన్ డాక్టర్ ఆంజనేయగౌడ్ అన్నారు. హర్యానాలోని కురుక్షేత్రలో ఈనెల 16నుంచి 19వరకు జరిగిన నేషనల్ మాస్టర్స్ అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన 4వ జాతీయ మాస్టర్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్‌లో తెలంగాణ రాష్ట్రంకు ప్రాతినిథ్యం వహించి పథకాలు సాధించిన అథ్లెట్లను సోమవారం ఎల్బీస్టేడియంలోని శాట్స్ కార్యాలయంలో సన్మానించారు. ఈసందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ మాస్టర్స్ అథ్లెటిక్స్ పోటీల్లో తెలంగాణ నుంచి 165మంది అథ్లెట్లు పాల్గొనగా వివిధ అంశాలలో మొత్తం 90మెడల్స్ సాధించారన్నారు. మార్చ్‌ఫస్ట్‌లో ప్రథమస్థానం, ఓవర్ ఛాంపియన్‌షిప్‌లో రెండవస్థానం సంపాదించారని ఈసందర్భంగా శాట్స్ తరపున వారిని సన్మానించినట్లు ఆంజనేయగౌడ్ తెలిపారు. ఈకార్యక్రమంలో అధ్యక్షులు మర్రి లక్ష్మారెడ్డి, కార్యదర్శి ప్రభుకుమార్‌గౌడ్, కోశాధికారి డి.లక్ష్మి, యు.కళ్యాణి, రాజరాజేశ్వరి, పద్మిణి, ఎం.ఆర్.పి బాబు, శ్రీహరి, లక్ష్మీసరళ తదితరులు పాల్గొన్నారు.

# మలక్‌పేట మార్కెట్‌కు భారీగా మిర్చి

**పెరిగిన మిర్చి ధర.. బ్యాడిగ రకానికి అధిక ధర**



మలక్‌పేట, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త : మిర్చి సీజన్ కావడతో తెలంగాణ రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చే మిర్చి సరుకుతో మలక్‌పేట మహబూబ్ మాన్షన్ మార్కెట్ ప్రాంతం కళకళలాడుతుంది. హైదరాబాద్ నగర వ్యవసామ ఆర్కెట్ కమిటీ ప్రముఖ మార్కెట్‌గా గుర్తింపు పొందిన ఈ మార్కెట్‌కు రైతులు పండించిన మిర్చిన అధికంగా తరలించడంతో ఈ ప్రాంతం మిర్చి ఘాటుతో అదిరిపోతుంది. సోమవారం మార్కెట్‌కు సుమారు 7524 బస్తాల మిర్చి వచ్చింది. మొదటి రకం క్వింటాల్‌కు 14 వేల నుండి 20 వేల వరకు పలుకగా రిటైల్‌గా 145 నుండి 205 రూపాయలుగా కిలో మిర్చి విక్రయిస్తున్నారని ఎస్‌జిఎస్ దామోదర్ తెలిపారు. అదే విధంగా 2వ రకం మిర్చి క్వింటాల్‌కు 10 వేల నుండి 12 వేల వరకు, రిటైల్‌గా కిలో మిర్చి 40 నుండి 125 రూపాయలుగా విక్రయిస్తున్నారు. గత సంవత్సరం మార్కెట్‌కు సుమారు 5035 బస్తాల మిర్చి రాగా మొదటి రకం క్వింటాల్‌కు 15 వేల నుండి 18 వేల వరకు పలుకగా రిటైల్‌గా 155 నుండి 185 రూపాయలుగా కిలో మిర్చి విక్రయించారని, అదే విధంగా 2వ రకం మిర్చి క్వింటాల్‌కు రూ. 5500 నుండి 13 వేల వరకు, రిటైల్‌గా కిలో మిర్చి 60 నుండి 135 రూపాయలుగా విక్రయించారని మార్కెట్ అధికారులు పేర్కొన్నారు.

**పెరిగిన ధరలు..** గత సంవత్సరంకంటే ఈ సంవత్సరం మిర్చి ధరలు పెరిగాయని రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. పలు ప్రాంతాల్లో మిర్చి పంటకు తెగులు రావడంతో పాటు వర్షాలకారణంగా దిగుబడితగ్గి ధరలు పెరిగాయని ఎస్‌జిఎస్ దామోదర్ వివరించారు. రాష్ట్రంలో మహబూబ్‌నగర్, గద్వాల్, నాగర్‌కర్నూల్, ఖమ్మం, అలంపూర్ తదితర ప్రాంతాలతోపాటు ఇతర రాష్ట్రాలనుండి మిర్చి మార్కెట్‌కు వస్తుందని తెలిపారు.

**రూ. 30 వేలు పలికిన బ్యాడిగ మిర్చి..** మలక్‌పేట మహబూబ్ మాన్షన్ మార్కెట్‌కు వచ్చిన బ్యాడిగ మిర్చి రకం క్వింటాల్‌కు రూ. 30వేలు ధర పలికిందని అధికారులు దామోదర్, రవీందర్‌రెడ్డిలు తెలిపారు. బ్యాడిగ మిర్చి రాష్ట్రంలోని గద్వాల తదితర ప్రాంతాల్లో సాగు చేయడం జరుగుతుందన్నారు. అదే విధంగా సూపర్ 10 రకానికి చెందిన మిర్చి క్వింటాల్‌కు రూ. 23 వేలు ధర పలికిందని తెలిపారు.

## మారేడ్‌పల్లి డెక్కన్ క్లబ్ అధ్యక్షులుగా అనీల్ కుమార్

కంటోన్మెంట్, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త: కంటోన్మెంట్ నియోజకవర్గం ఈస్ట్ మారేడ్‌పల్లిలో ప్రసిద్ధిగాంచిన డెక్కన్ క్లబ్ ఎన్నికలు ఆదివారం ప్రశాంతంగా ముగిశాయి. క్లబ్‌లో 973 మంది సభ్యులు ఓటర్లు ఉన్నారు. అధ్యక్ష పదవి కోసం అనీల్ కుమార్, సురేశ్ రావ్, సునీల్ శెట్టిలు పోటీ పడ్డారు. 3 కార్యవర్గ సభ్యుల స్థానాలకు అనురాధ నాయుడు, చింతపండు మల్లేశ్, శంకర్ రావ్, ఎం.శ్రీనివాస్ గుప్త, వెంకటేశ్‌లు పోటీపడగా క్లబ్ నూతన అధ్యక్షుడుగా అనీల్ కుమార్, ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా చింతపండు మల్లేశ్, ఎం. శ్రీనివాస్ గుప్త, డి.వెంకటేశ్‌లు ఎన్నికైనట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారులు వినోద్, రామచంద్రమూర్తి, మోహన్ రావ్‌లు తెలిపారు. కాగా కార్యవర్గ సభ్యులుగా పోటీ చేసిన 5 గురిలో చింతపం డు మల్లేశ్‌కు 455 ఓట్లు రాగా, కార్యవర్గ సభ్యుల్లో అత్యధిక ఓట్లు సంపాదించి మొదటి స్థానంలో నిలిచారు. అత్యధిక మెజార్టీతో కార్యవర్గ సభ్యులుగా విజయం సాధించిన చింతపండు మల్లేశ్‌ను న్యూ క్లబ్ అధ్యక్షుడు నోముల ప్రకాశ్‌లు కలిసి అభినందనలు తెలియజేసి పూలమాలలతో ఘనంగా సత్కరించారు.

## బిఆర్ఎస్ ప్రభుత్వ అవినీతి పాలనను అంతమొందించడమే 'ప్రజా గోస-బిజెపి భరోసా' లక్ష్యం

చిక్కడపల్లి, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్రంలో అధికారంలో ఉన్న కెసిఆర్ నాయకత్వం లోని బిఆర్ఎస్ ప్రభుత్వ అవినీతి పాలనను అంతమొందించడమే 'ప్రజా గోస-బిజెపి భరోసా' కార్యక్రమం ముఖ్యోద్దేశమని భారతీయ జనతా యువమోర్చ పూర్వ రాష్ట్ర అధ్యక్షుడు, బిజెపి మహమబూబ్ నగర్ జిల్లా ఇంచార్జ్ గుండగౌని భరత్‌గౌడ్ పేర్కొన్నారు. 'అవినీతి పాలన అంతం చేయడమే లక్ష్యంగా 'ప్రజా గోస-బిజెపి భరోసా' కార్యక్రమం సోమవారం చిక్కడపల్లిలోని వహీద్‌బాగ్ లో జరి గింది. ఈ కార్యక్రమంలో రామ్‌నగర్ కార్పొరేటర్ రవి చారి, బిజెపి ముషీరాబాద్ నియోజకవర్గం కన్వీనర్ రమేశ్‌రామ్, డివిజన్ బిజెపి అధ్యక్షుడు కె.అరుణ్, ముషీరాబాద్ నియోజకవర్గం పార్టీ ప్రభారి సూర్యారావు, బిజెపి నేతలు భరత్‌భూషణ్, రాజేశ్, నితిన్, మంగళ, బూత్ అధ్యక్షుడు విహాంత్, గోపి, కిరణ్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా భరత్‌గౌడ్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం నరేంద్రమోదీ చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత ప్రతి ఒక్క కార్యకర్తపై ఉందన్నారు. రాష్ట్రంలో బిఆర్ఎస్ ప్రభుత్వ అవినీతి, అక్రమాలను నిలువరిచేందుకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు.

## ప్రదేశ్ గంగపుత్ర సంఘం అధ్యక్షుడు ఏఎల్.మల్లయ్య మృతి పట్ల సంతాపం

చిక్కడపల్లి, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త: ఎపి మత్స్య అభివృద్ధి సంస్థ పూర్వ చైర్మన్, తెలంగాణ ప్రదేశ్ గంగపుత్ర సంఘం అధ్యక్షుడు ఏఎల్.మల్లయ్య గుండెపోటుతో మృతి చెందడం పట్ల బిఆర్ఎస్ రాష్ట్ర నేత, విఎస్టీ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు వి.శ్రీనివాస్‌రెడ్డి సంతాపం వ్యక్తం చేశారు. ఏఎల్.మల్లయ్య మృతదేహాన్ని సందర్శించి నివాళులు అర్పించి ఆ కుటుంబాన్ని ఓదార్చారు. గంగపుత్ర సంఘాభివృద్ధికి ఎంతో కృషి చేసిన వ్యక్తి మల్లయ్య, ఆయన లేని లోటు ఆ వర్గాలకు తీరనిది అని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక బిఆర్ఎస్ నేతలు కల్వగోపి, కిట్టు, సిరిగిరి శ్యామ్, రమేశ్, సిరిగిరి కిరణ్, రమేశ్, కార్తీక్‌యాదవ్, బోజు రంజిత్, సత్యనారాయణ, వెంకటేశ్, రాజేశ్, సాయియాదవ్, సాయి తదితరులు పాల్గొన్నారు.

## టిడిపికి పూర్వవైభవం తీసుకొస్తా : బండారు వెంకటేష్

మెహిదీపట్నం, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త : కార్వాన్ నియోజకవర్గంలో టిడిపికి పూర్వ వైభవం తీసుకొస్తానని ఆపార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి బండారి వెంకటేష్ అన్నారు. గతంలో టిడిపి అధికారంలో ఉన్నప్పుడు సంస్కరణలతో పాటు బడుగు, బలహీన వర్గాల కోసం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశ పెట్టిందని గుర్తు చేశారు. ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమం సందర్భంగా టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు చేతుల మీదుగా బండారి వెంకటేష్ కిట్టును అందుకున్నారు. ఈ సందర్భంగా బండారు వెంకటేష్ మాట్లాడుతూ టిడిపి అధికారంలో ఉన్నప్పుడే తెలంగాణ ప్రాంతం అన్ని రంగాలలో అభివృద్ధి జరిగిందని గుర్తు చేశారు. తెలంగాణ ప్రాంతంలో నియంతృత్వంగా వ్యవహారిస్తున్న పటేల్, పట్వారి వ్యవస్థను రద్దు చేయడమే గాక పేద ప్రజల కడుపు నింపేందుకు రూ.2 రూపాయలకే కిలో బియ్యాన్ని అందించిన ఘన టిడిపికి ఉందన్నారు. రోడ్ల విస్తరణ, నిరుద్యోగులకు ఉద్యోగాల కల్పన చేయడమే గాక అభివృద్ధి పథకాలను పరుగులు పెట్టించింది టిడిపి ప్రభుత్వమేనన్నారు. నాడు తెలంగాణ ప్రాంతాన్ని అభివృద్ధి చేసింది, నేడు చేసేది కూడా టిడిపినేనన్నారు. త్వరలోనే కార్వాన్ నియోజకవర్గంలో ఇంటింటికి తిరుగుతూ బొట్టు పెడుతూ ప్రజా సమస్యలు తెలుసుకుంటామన్నారు. ఆయన వెంట నియోజకవర్గ నాయకులు బుగిడి అనూప్ కుమార్, సురేందర్‌సింగ్. నర్సింగ్‌రావు, చంద్రశేఖర్‌గౌడ్, వినోద్, ఖైరుద్దీన్, దేవేందర్, శ్రీను, శివరాజ్‌లు ఉన్నారు.

## కార్మికులతో కలిసి పనిచేయడం సంతోషానిచ్చింది


ఎఫ్‌సిఐ గోడాంలో పదవి విరమణ చేసిన కార్మికులను సన్మానిస్తున్న జూనియర్ నాయకులు

యూసుఫ్‌గూడ, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త : ఎంతో కష్టపడి తమతో పాటు ఇప్పటివరకు విధులు నిర్వహించిన కార్మికులు పదవి విరమణ పొందడం వారు విధుల్లో నిబద్ధతతో కలిసి పనిచేసిన వారితో తాము ఇంతకాలం పనులు చేయడం ఎంత సంతృప్తిని ఇచ్చిం దని ఫుడ్ కార్పోరేషన్ ఆఫ్ ఇండియా శ్రామిక యూనియన్ నాయకులు పేర్కొన్నారు. ఈసందర్భంగా సోమవారం ఎఫ్‌సిఐ గోడాంలో దాదాపు 16మంది కార్మికులు పదవి విరమణ పొందడంతో వారికి యూనియన్ తరపున వీడ్కోలు సభ నిర్వహించారు. ఇప్పటివరకు వారితో ఉన్న జ్ఞాపకా లను పంచుకున్నారు. రాబోయే రోజుల్లో కూడా కార్మికులు వారి వారి విధులను సక్రమంగా నిర్వహిం చుకునేలా వారి అనుభవాలను పంచుకు న్నారు. పదవి విరమణ కార్యక్రమంలో ఎఫ్‌సిఐ జనరల్ మేనేజర్ ఎల్.చత్రునాయక్, డివిజన్ మానేజర్ వివేక్ అగర్వాల్, ఎమ్మెల్యే వివేక్‌లు పాల్గొని కార్మికులను శాలువలతో పూలదండలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎఫ్‌సిఐ శ్రామిక యూనియన్ ఉపాధ్యక్షులు కలీమహ్మద్, యూనియన్ అసిస్టెంట్ సెక్రటరీ సి.శ్రీనువాస్‌రెడ్డి, జనరల్ కమిటి సభ్యులు వెంకటయ్య యాదవ్, సెంట్రల్ కమిటి మెంబర్ దివీష్ కుమార్ దాస్, బ్రహ్మాయ్య, వై సత్యనారయణ పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ద్వారానే పేద ప్రజలకు సామాజిక న్యాయం

**పిసిసి నేత డాక్టర్ సత్యంశ్రీరంగం**


కరపత్రాలను పంపిణీ చేస్తున్న సత్యంశ్రీరంగం

కెపిహెచ్‌బి కాలనీ, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త : కాంగ్రెస్ పార్టీ అధి కారంలోకి వస్తేనే పేద ప్రజలకీ న్యా యం జరుగుతుందని పిసిసి నాయ కులు డాక్టర్ సత్యంశ్రీరంగం పేర్కొ న్నారు. హాథ్ సే హాథ్ జోడో అభి యాన్ యాత్ర 7వ రోజు కూకట్‌పల్లి నియోజకవర్గంలో ఓల్ బోయిన్‌పల్లిలో గల వల్లభ్ నగర్, బడాగూడా, ఈద్గా ఏరియాలలో సోమవారం ఇంటింటికి తిరుగుతూ రాహుల్‌గాంధీ సందేశాన్ని కరపత్రాల ద్వారా పిసిసి సభ్యులు డా.సత్యంశ్రీరంగం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ హయాంలోనే పేద ప్రజలందరికీ న్యాయం జరుగుతుందన్నారు. అధికార ప్రభుత్వం మాయమాటలతో ప్రజలను మభ్యపెడుతుందని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో పిసిసి సె క్రటరీ దండుగుల యాదగిరి, డివిజన్ అధ్యక్షులు నల్లోల రాజేందర్, కూకట్‌పల్లి నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ నాయకులు అరవింద్ నాయుడు, రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి పుష్పారెడ్డి, కిరణ్‌గౌడ్, అశోక్, ఉదయ్, అస్లాం, బల్వంత్‌రెడ్డి, క్రిష్ణా, వెంకటేష్‌యాదవ్, మధుగౌడ్, క్రిష్ణారాజ్‌పుత్, మహేందర్, ముఖేందర్, హేమంత్, శేఖర్ గజానంద్, జిల్లా శివ, భరత్ తదితరులు పాల్గొన్నారు.

## వివాహిత అదృశ్యం

కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త : చెడు వ్యసనాలకు బానిసైన ఓ గృహిణి ఇంట్లో ఎవరూలేని సమయం చూసి అదృశ్యమైన సంఘటన జీడిమెట్ల పరిధిలోని మార్కండేయనగర్‌లో చోటుచేసుకుంది. పోలీసుల పథనం ప్రకారం గాజులరామారం రోడ్డులోని మార్కండేయనగర్‌కు చెందిన అబ్దుల్ ఆసీఫ్‌కు 20ఏళ్లక్రితం స్థానికంగా వుండే తస్లీంసుల్తానాతో వివాహమైంది. అప్పటికే చెడువ్యసనాయలకు బానిసైన తస్లీమ్ సుల్తానా ఇంట్లో పిల్లలను, భర్తను సరిగా పట్టించుకోకుండా తరచూ ఫోన్‌లో ఇతరులతో మాట్లాడుతూ నిర్లక్ష్యంచేసేది. దీనితో విసిగిపోయిన అబ్దుల్ ఆసీఫ్ పదేళ్లక్రితం సిమ్రన్‌అలీని రెండవపెళ్లిచేసుకుని ఆల్వాల్ బిహెచ్‌సిఎల్ కాలనీలో తన ఇద్దరు పిల్లలలో రెండవ బార్యతో వుంటున్నాడు. తన మొదటిబార్యవద్ద తన తల్లిని వుంచగా ఇటీవల తస్లీమ్‌సుల్తానా ఇంట్లో ఎవరూలేని సమయం చూసి వెళ్లిపోయింది. దీనితో తల్లికూడా తన కుమారుడు అబ్దుల్ ఆసీఫ్‌వద్దకు వచ్చి జరిగింది చెప్పింది. ఫిబ్రవరి 13న ఇంటినుండి వెళ్లిపోయిన తస్లీం సుల్తానా ఇప్పటికీ తిరిగిరాకపోవడంతో చుట్టుపక్కల, బంధువుల ఇళ్లలో వెతికి ఆచూకీలేకపోవడంతో పోలీసులను ఆశ్రయించారు. ఈమేరకు జీడిమెట్ల పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## కిరాణా దుకాణంలోని మహిళ మెడలోంచి గొలుసుచోరీ

హయత్‌నగర్, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త: కిరాణ షాపులోని మహిళ మెడలోంచి ఇరువురు దుండగులు 8 గ్రాముల పుస్తెలను లాక్కుని పరారైన సంఘటన హయత్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం వివరాలు... లెక్చరర్స్ కాలనీకి చెందిన ప్రకాష్‌రెడ్డి, సునీతలు స్థానికంగా ఆంజనేయ కిరణా జనరల్ స్టోర్స్‌ను నిర్వహిస్తుంటారు. సోమవారం మధ్యాహ్నం 3.30 గంటలకు నలుపు రంగు పల్సర్ బైక్‌పై వచ్చిన ఇరువురు దుండగులు కిరాణ దుకాణం ముందు బైక్‌ను నిలిపారు. అందులోంచి ఒకరు దుకాణంలోకి వెళ్లి కత్తిని చూపి సునీత మెడలోని పుస్తెలతాడును లాక్కుని పరారయ్యాడు. వారిరువురు నీలంరంగు ఫుల్‌హ్యాండ్స్ టీషర్టు ధరించి ఉన్నట్లు సునీత పోలీసులకు వివరించారు. పుస్తెలతాడు రోల్డ్‌గోల్డుది కాగా... 8 గ్రాముల పుస్తెలు మాత్రం బంగారంతో చేసినవని ఆమె పోలీసులకు తెలిపారు. సునీత ఫిర్యాదు మేరకు పోలీసులు కేసునమోదు చేసుకుని ధర్యాప్తు చేస్తున్నారు.

## మూడిళ్ల తాళాలు పగులగొట్టి
## 2 తులాల బంగారు ఆభరణాలు, 85 వేల నగదుచోరీ

హయత్‌నగర్, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త: మూడిళ్ల తాలాలు పడులగొట్టిన దుండగులు సుమారు 85వేల నగదు, రెండు తాలాల బంగారు ఆభరణాలు అపహరించుకుపోయిన సంఘటన హయత్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు, బాధితుల కథనం ప్రకారం వివరాలు.. హయత్‌నగర్ లక్ష్మి ప్రియ కాలనీకి చెందిన క్రిష్టయ్య, రాణి, అంజిరెడ్డిలు కుటుంబ సభ్యులతో కలిసి ఇంటికి తాళాలు వేసి సొంత ఊర్లకు వెళ్లిపోయారు. ఈక్రమంలో ఆదివారం రాత్రి దుండగులు మూడిళ్ల తాళాలు పగులగొట్టి సొత్తును అపహరించుకు పోయారు. క్రిష్టయ్య ఇంట్లో 20 వేల నగదు, చెవికమ్మలు, రెండి వస్తువులను అపహ రించుకుపోయారు. రాణి ఇంట్లో 8 గ్రాముల బంగారు కమ్మలు, 25వేల నగదు, వెండి ఆభరణాలను దోచుకుపోయారు. ఇక అంజిరెడ్డి ఇంట్లో 13 గ్రాముల బంగారు ఉంగరాలు, 40వేల నగదు, వెండి వస్తువులను అపహరించుకుపోయారు. ఆదివారం ఉదయం వారి తలుపులు తెరిచి ఉండడం చూసి పక్కింటి వాళ్లు చూసి బాధితులకు ఫోన్లు చేయగా వారు వచ్చి పోలీసులకు ఫిర్యాదు చేశారు.

## పాత ఫర్నీచర్ గోదాంలో భారీ అగ్ని ప్రమాదం


లంగర్‌హౌస్ డిఫెన్స్ కాలనీలో ఎగిసి పడుతున్న మంటలు

మెహిదీపట్నం, ఫిబ్రవరి 27, ప్రభాత వార్త : పాత ఫర్నీచర్ గోదాంలో భారీ అగ్నిప్రమాదం చోటు చేసుకుంది. లంగర్‌హౌస్ డివిజన్ డిఫెన్స్ కాలనీ మూసీ పక్కనే ఉన్నటువంటి గోదాంలో భారీగా మంటలు ఎగిసిపడడంతో స్థాని కులు ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు. మం టలను ఆర్పేందుకు స్థానికులు ఎంత ప్రయత్నించినా అదుపులోకి రాక పోవ డంతో లంగర్‌హౌస్ అగ్నిమాపక సి బ్బందికి సమాచారం అందించారు. సంఘటనా స్థలానికి చేరుకున్న ఫైర్ సిబ్బంది రెండు ఫైరింజన్ల సహాయంతో మంటలకు అదుపుతోకి తెచ్చారు. ప్రమాదంలో గోదాంలోని పాత ఫర్నీచర్ పూర్తిగా దగ్ధం కావడంతో రూ. 13 లక్షల మేర ఆస్థినష్టం జరిగిందని అధికారులు అంచనా వేస్తున్నారు. ఎలాంటి ప్రాణ నష్టం జరగపోవడంతో స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు. విషయం తెలుసుకున్న స్థానిక కార్పొరేటర్ ప్రతినిధి వజీ ఉజ్జమా సిద్దికి, గోల్కొండ తహశీల్దార్ ఎస్.ఎం.హసీనా, లంగర్‌హౌస్ ఇన్‌స్పెక్టర్ కె. శ్రీనివాస్‌లు సంఘటనా స్థలానికి చేరుకొని ప్రమాదం జరిగిన తీరును అడిగి తెలుసుకున్నారు.

## సాయన్నకు నివాళులర్పించిన వికాస్ మంచ్


ఎమ్మెల్యే సాయన్నకు నివాళులర్పిస్తున్న వికాస్ మంచ్ ప్రతినిధులు సంకి రవిందర్, ఏబేలు తదితరులు

కంటోన్మెంట్, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త: కంటోన్మెంట్ నియోజకవర్గం ఎమ్మెల్యే జి.సాయన్న మృతి చెందడం కంటోన్మెంట్ ప్రజలకు, దళిత సమాజానికి తీరనిలోటు ఏర్ప డిందని, 5 సార్లు ఎమ్మెల్యేగా బాధ్యతలు నిర్వహించిన సాయన్న అంత్యక్రియలు ప్రభుత్వ లాంఛనాలతో నిర్వహించకపోవడం బాధకరమని కంటోన్మెంట్ వికాస్ మంచ్ అధ్యక్షులు గద్దం ఏబేలు,ప్రధాన కార్యదర్శి సంకి రవిందర్‌లు తెలిపారు. సోమ వారం గృహలక్ష్మి కాలనీలోని ఎమ్మెల్యే కుటుంబ సభ్యులను పరామర్శించి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయ కులు లాస్య నందిత, నివేదిత, నాగినేని సరిత, సదానంద్ గౌడ్, ప్రభుగుప్త, అంబాల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## పేద ప్రజలకు సిఎం రిలీఫ్ ఫండ్ ఎంతో మేలు : మంత్రి తలసాని


మెరుగైన వైద్యానికి సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేస్తున్న మంత్రి తలసాని

అడ్డగుట్ట, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త: అనారోగ్యంతో బాధప డుతున్న పేద ప్రజలకు కార్పోరేట్ ఆసుపత్రులలో మెరుగైన వైద్యం చేయించుకునేందుకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఎంతగానో ఉపయోగపడుతుందని రాష్ట్ర పశుసంవర్ధక, సిని మాటోగ్రాఫీ శాఖల మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. సనత్ నగర్ నియోజకవర్గానికి చెందిన సరోజా కుమార్తె చంద్రకళ క్యాన్సర్ వ్యాధితో బాధపడుతుంది. మెరుగైన వైద్యం కోసం ముఖ్య మంత్రి సహాయ నిధి నుంచి మంజూరైన 2.50 ఎల్.ఓసీ పత్రాలను సోమవారం మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ చేతుల మీదుగా లబ్ధిదారునికి అందజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నేత కొలను బాల్ రెడ్డి పాల్గొన్నారు.

## జర్నలిస్టులకు కంటివెలుగు శిబిరం


ప్రెస్‌క్లబ్‌లో కంటివెలుగు శిబిరంలో పరీక్షలు చేయించుకుంటున్న జర్నలిస్టులు

హైదరాబాద్, ఫిబ్రవరి 27,ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న కంటివెలుగులో భాగంగా సోమవారం సోమాజిగూడలోని హైదరాబాద్ ప్రెస్‌క్లబ్‌లో జర్నలిస్టులకు కంటివెలుగు కార్యక్రమం ప్రారంభమైంది. హైదరాబాద్ జిల్లా వైద్యాధికారి డాక్టర్ జె.వెంకటి నేతృత్వంలోని బృందం జర్నలిస్టులకు వారి కుటుంబసభ్యులకు కంటిపరీక్షలు చేశారు. శిబిరాన్ని ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు వేణుగోపాల్ నాయుడు, ప్రధాన కార్యదర్శి రవికాంత్‌రెడ్డి ప్రారంభించారు. ఉపాధ్యక్షులు శ్రీకాంత్‌రావు, సంయుక్త కార్యదర్శి చిలుకూరి హరిప్రసాద్, కోశాధికారి ఏ.రాజేష్‌లు కంటివెలుగు శిబిరాన్ని పర్యవేక్షించారు. మొదటిరోజు 160మంది జర్నలిస్టులు పరీక్షలు చేయించుకు న్నారు. ఇందులో 120మందికి కళ్ల అద్దాలు పంపిణీ చేశారు. మంగళవారం కూడా కంటివెలుగు శిభిరం జరుగుతుందని జర్నలిస్టులు సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు.

## డ్రైనేజి మరమ్మత్తులో బయట పడ్డ భారీ గొయ్యి


భారీ గొయ్యిని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే ముఠా గోపాల్

ధర్నాచౌక్, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త: ముషీరాబాద్ నియోజకవర్గం, కవాడిగూడ డివి జన్‌లోని ఎల్చిగూడ లో డ్రైనేజి మ్యాన్ హోల్ మరమ్మత్తు చేస్తున్న భారీ గొయ్యి ఏర్పడింది. ఇటీవల నగరం లో పలుచోట్ల రోడ్లు కుంగటం, భారీ గొయ్యిలు ఏర్పడటం జరుగుతున్న నేప థ్యంలో ఈ ఘటనతో స్థానికులు ఆందోళనకు గురయ్యారు. విష యం తెలుసుకున్న ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్ ఆ ప్రాంతాన్ని సందర్శించి, జలమం డలి అధికారులతో కలసి గొయ్యిని పరిశీలించారు. ఈ బీఆర్ఎస్ యువనాయకులు ముఠా జైసింహ, డివిజన్ అధ్యక్షులు వల్లాల శ్యాం యాదవ్, నాయకులు సాయికృష్ణ, జమారుద్దీన్, ప్రవీణ్, ప్రభాకర్, శంకర్, రామ్, లక్ష్మణ్, జలమండలి డీజిఎం కార్తీక్‌రెడ్డి పాల్గొన్నారు.

## విద్యార్థులకు చదువుతోపాటు సామాజిక స్పృహ కల్పించడం గొప్ప విషయం


దళితవాడ బసయాత్రలో జ్యోతి ప్రజల్వన చేస్తున్న పి.జగన్‌మోహన్‌రావు,గడ్డం శ్రీనివాస్‌యాదవ్‌లు

బేగంబజార్, ఫిబ్రవరి 27ప్రభాతవార్త: విద్యార్థులకు చదువుతోపాటు సామాజిక స్పృహపై అవ గాహన కల్పిస్తూ వారిన సమాజంలో గౌరవమైన హోదాలో కొనసాగే విధంగా దళితవాడలో బసయాత్ర కార్యక్రమం ద్వారా తమ వంతు సహాయ సహకారం అందించేందుకు టెక్నాల జీ సర్వీసెస్ చైర్మన్ పి.జగన్‌మోహన్‌రావు,గడ్డం గంగాధర్ ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ నాయకులు గడ్డం శ్రీనివాస్‌యాదవ్ పేర్కొన్నారు. చుడీబజార్, అంబేద్కర్‌నగర్, దేవినగర్ తదితర బస్తీలల్లో ఫౌండేషన్ ఆధ్వర్యంలో బసయాత్ర నిర్వహించారు. ఈకార్యక్రమంలో పాల్గొన్న పి.జగన్‌మోహన్‌రావు పాల్గొన్ని ప్రసంగించారు. విద్యార్థులకు పలు అంశాలపై విద్య యొక్క విధి విధానాలపై అవగాహన కల్పించారు. అనంతరం గడ్డం శ్రీనివాస్‌యాదవ్ 7వ విడత బస యాత్రలో సుమారు 1800 మంది విద్యార్థుల పేర్లను వచ్చే విద్యాసం వత్సరానికి నమోదు చేసుకున్నామన్నారు. ఈ దళితవాడలో ద్వారా ప్రజలకు మరింత సేవ చేయడం ఎంతో సంతోషాన్ని కలిగిస్తుందన్నారు. ఈకార్యక్రమంలో బస్తీవాసులు బిఆర్ఎస్ నాకులు తిరుమల్లేష్, గణేష్, రాజేష్, సూరి, శేఖర్, రాములు, గోపి, ఎల్లయ్య, శ్రీను, మహిళా నాయకురాలు భారతి, సంతోషి, సుశీల పాల్గొన్నారు.

## సంజయ్‌కు ఉత్తమ శాస్త్రవేత పురస్కారం ప్రదానం

సైఫాబాద్, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త: అంతరిక్ష పరిశోధనలలో చిన్న ఉపగ్రహాల అభివృద్ధిలో నిమగ్నమే రెండు ఉపగ్రహాలను అంతరిక్షంలోకి విజయవంతంగా ప్రయోగించి దేశ గౌరవాన్ని పెంచిన సంజయ్ నెక్కంటి దేశం గర్వించదగ్గ యువ శాస్త్రవేత్త అని రాష్ట్ర బిసి కమిషన్ ఛైర్మన్ వి.కృష్ణమోహన్‌రావు చెప్పారు. ప్రపంచంలోనే తొలిసారిగా అంతరిక్ష పరిశోధనలను ప్రైవేటు రంగం ద్వారా నిర్వహించిన ఘనత కూడా సంజయ్‌దేనని తెలిపారు. జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకుని సోమవారం అకృతి సంస్థ ఆధ్వర్యంలో ఎన్ఎస్ఎస్‌లో ఆయనకు ఉత్తమ శాస్త్రవేత్త పురస్కారాన్ని ప్రదానం చేసి కృష్ణమోహనరావు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జూబ్లీహిల్స్ వాసవి క్లబ్ అధ్యక్షుడు కొత్త వెంకటేశ్వరరావు, దైవజ్ఞశర్మ, అకృతి సుధాకర్ పాల్గొన్నారు.

## పెండింగ్‌లో ఉన్న పనులన్నీ సత్వరమే పూర్తి చేయాలి: లావణ్య


డిప్యూటి కమిషనర్‌తో చర్చిస్తున్న దూసరి లావణ్యశ్రీనివాస్‌గౌడ్

హైదరా బాద్, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త: అంబర్‌పేట నియోజకవర్గంలోని గోల్నాక డివిజన్‌లో పెండింగ్‌లో ఉన్న సిసి రోడ్డు పనులపై జిహెచ్ఎంసి డిప్యూటీ కమిషనర్ వేణుగోపాల్‌తో సోమవారం గోల్నాక డివిజన్ కార్పొరేటర్ దూసరి లావణ్యశ్రీనివాస్‌గౌడ్ చర్చిండం జరిగింది. ఇప్పటి వరకు డివిజన్‌లో శంకుస్థాపన చేసిన పనులన్నింటిని పూర్తి చేయాలని, చేసిన తరువాతే కొత్త ఇనగ్రేషన్ పెట్టాలని, ఇనగ్రేషన్ల తప్ప పనులు జరడం లేదని ఆమె విచారం వ్యక్తం చేశారు. స్థానిక ప్రజలనుంచి ఇబ్బందులు తలెత్తుతున్నాయని, మొదట పెండింగ్ పనులన్నీ పూర్తి అయ్యేలా చూడాలని ఆమె కమిషనర్‌ను కోరారు. ఈ కార్యక్రమంలో డిఈ ప్రసాద్, ఎఇ కిషోర్, ఇన్‌స్పెక్టర్ మనోహార్ తదితరులు పాల్గొన్నారు.

## అజాద్ సేవలు చిరస్మరణీయం

సైఫాబాద్, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త: ప్రతి ఒక్కరిలో దేశభక్తితోపాటు దేశసమగ్రత, సమైక్యతలను అలవరుచుకోవాలని లోక్‌దళ్ పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు పి.వెంకటరాజేశ్వర్‌రావు విజ్ఞప్తి చేశారు. దేశం కోసం ప్రాణాలను సైతం లెక్కచేయకుండా చంద్రశేఖర్ అజాద్‌ను స్ఫూర్తిగా తీసుకోవాలని ఆయన ప్రజలందరికి విన్నవించుకున్నారు. సోమవారం చంద్రశేఖర్ అజాద్ వర్ధంతి కార్యక్రమం పార్టీ కార్యాలయంలో జరిగింది. అజాద్ చిత్రపటానికి ఆయన పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించి మాట్లాడారు. బ్రిటిష్‌వారికి వ్యతిరేకంగా ఉద్యమించి ప్రాణాలను అర్పించిన చంద్రశేఖర్ అజాద్ చిరస్మరణీయుడని, భారతదేశం ఉన్నంత కాలం ఆయన చేసిన సేవలు ఎవరు మరువలేరని ఆయన కొనియాడారు.

## బిజెపి నాయకుల సమావేశం


ప్రజాగోస- బిజెపి భరోసా సమావేశంలో మాట్లాడుతున్న తమిళనాడు రాష్ట్ర బిజెపి ఇన్‌చార్జ్ పి.సుధాకర్‌రెడ్డి

గోషామహల్, ఫిబ్రవరి 27ప్రభాతవార్త: ముఖ్యమంత్రి కెసిఆర్ నిరంకుశ, నియంతృత్వ కుటుంబ అవినీతి పాలనలో తెలంగాణ ప్రజలపై జరుగుతున్న అన్యాయాలు, అక్రమాలపై ప్రజలకు తెలియ చేయడానికి బిజెపి కేంద్ర, రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు జాంబాగ్ డివిజన్ బిజెపి కార్పొరేటర్ రాకేష్‌జైస్వాల్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం లో గోల్కొండ బిజెపి అధ్యక్షులు వి.పాండుయాదవ్, బిజెపి గోషామహల్ నియోజకవర్గం కన్వీనర్ ఎం.కృష్ణ, బండారు సుధీర్‌కుమార్ పాల్గొన్ని ప్రసంగించారు. రాష్ట్ర ప్రభుత్వ వ్యతిరేర విధానాలను ప్రజలకు వివరించాలన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు రఘుకాంబ్లే తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర మంత్రికి సన్మానం


అనురాగ్‌సింగ్ ఠాకూర్‌ను సన్మానిస్తున్న బిజెపి నాయకులు డి.గోపాల్‌జీ

అఫ్జల్‌గంజ్, ఫిబ్రవరి 27ప్రభాతవార్త: రాష్ట్ర పర్యటన నిమిత్తం నగరానికి వచ్చిన కేంద్ర మంత్రి అనురాగ్‌సింగ్ ఠాకూర్ తెలంగాణ బిజెపి నాయకులు మర్యాద పూర్వకంగా తెలంగాణ బిజెపి రాష్ట్ర కార్యాలయంలో కలిశారు. ఈసందర్భంగా అనురాగ్‌సింగ్ ఠాకూర్‌ను బిజెపి నాయకులు డి.గోపాల్‌జీ శాలువ కప్పి సన్మానించారు. ఈకార్యక్రమంలో నందు, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## స్వామి సారంగ్‌జీని కలిసిన బిజెపి నాయకులు


డాక్టర్.శ్రీ స్వామి సారంగ్‌జీని బిజెపి నాయకులు మీర్ ఫిరాసత్ అలీ

చార్మినార్, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త : హైదరాబాద్ నగరానికి విచ్చేసిన ఉత్తర్ ప్రదేశ్‌కు చెందిన డాక్టర్.శ్రీ స్వామి సారంగ్‌జీని చార్మినార్ నియోజకవర్గం దారుషిఫా ప్రాంతానికి చెందిన సీనియర్ బిజెపి నాయకులు మీర్ ఫిరాసత్ అలీ బాక్రీ ఆధ్వర్యంలో పలువురు కలిశారు. స్వామి సారంగ్‌జీకీ బిజెపి నాయకులు మీర్ ఫిరాసత్ అలీ బాక్రీ పుష్ప గుచ్చాలు అందజేసి శాలువ కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాతబస్తీకి చెందిన పలువురు పాల్గొన్నారు.

## వేసవిలో నీటి సమస్య రాకుండా చూడాలి


వేసవిలో నీటి సమస్య తలెత్తకుండా చూడాలని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్‌కు వినతిపత్రం అందజేస్తున్న బండ్లగూడ జాగీర్ కార్పోరేషన్ ప్రజా ప్రతినిధులు

నార్సింగి, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త : బండ్లగూడ జాగీర్ కార్పొరేషన్ పరిధిలో ఈ వేసవి కాలంలో నీటి సమస్య రాకుండా చూడాలని మేయర్ మహేందర్‌గౌడ్‌తో పాటు కార్పోరేటర్లు, నాయకులు ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్‌కు వినతిపత్రం అందజేశారు. సోమవారం ఎమ్మెల్యే కార్యాలయంకు వెళ్లి బండ్లగూడ జాగీర్‌లో నీరు, కరెంటు సమస్యలపై చర్చించారు. ఈ వేసవిలో ప్రజలు ఇబ్బందులు పడకుండా చూడాలని ఎమ్మెల్యేను కోరారు. వెంటనే ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్ స్పందిస్తూ జల మండలి ఎండి దాన కిషోర్‌కు ఫోన్ చేసి ఈ వేసవిలో నీటి సరఫరాను పెంచాలని, ప్రజలు ఇబ్బందులు పడకుండా చూడాలని కోరారు. ఇందుకు జల మండలి ఎండి సానుకూలంగా స్పందించారని, నీటి సరఫరాను పెంచేందుకు అంగీకరించారని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. దీంతో మేయర్, కార్పోరేటర్లు అంతా ఆనందం వ్యక్తం చేశారు. సమస్యను తెలిపిన వెంటనే సంబంధిత ఉన్నతాధికారులతో మాట్లాడి పరిష్కరించేందుకు కృషి చేశారని, అందుకే వరుసగా మూడు సార్లు రాజేంద్రనగర్ నియోజకవర్గ ప్రజలు ఎమ్మెల్యేగా గెలిపించుకున్నారని తెలిపారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో సైతం గెలిపించుకోవాల్సిన అవసరం మనందరిపై ఉందని మేయర్ మహేందర్‌గౌడ్, బిఆర్ఎస్ అధ్యక్షులు సురేష్‌గౌడ్‌లు పేర్కొన్నారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో కార్పోరేటర్లు సాగర్‌గౌడ్, ముద్దం రాము, అస్లాం, నాయకులు క్యాతం పాపయ్య యాదవ్, రావులకోళ్ల నాగరాజు, గోపాల్ ముదిరాజ్, సయ్యద్ ఖాజా, పాండు, టింకు తదితరులు ఉన్నారు.

## ఘనంగా మల్లికార్జునస్వామి కల్యాణ మహోత్సవం



హైదరాబాద్, ఫిబ్రవరి 27,ప్రభాతవార్త: బాగ్‌అంబర్‌పేట్‌లోని గంగాబౌలిలో గలమన్నగుడిలో మల్లికార్జున స్వామి కళ్యాణ మహోత్సవం ఘనంగా జరిగింది. సోమవారం జరిగిన ఈ కార్యక్రమానికి గ్రేటర్ హైదారబాద్ మహిళా కాంగ్రేస్ ఉపాధ్యక్షురాలు శంభుల ఉషశ్రీ, టిపిసిసి సెక్రటరీ జంభుల శ్రీకాంత్‌గౌడ్, నల్లకుంట కార్పొరేటర్ అమృతరావు, గోల్నాక కార్పొరేటర్ దూసరి లావణ్యశ్రీనివాస్‌గౌడ్, సుధాకర్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## సంగీత, నృత్య పద్య ఆలాపనలతో ఆబాలగోపాలం



గానం చేస్తున్న చింతలపాటి సురేశ్, గాయనీమణులు

చిక్కడపల్లి, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త: శివశంకరీ శివానంద లహరీ ఘంటసాల పాడిన సంగీత భరితమైన పాటను యువగాయకుడు సాయికృష్ణ ఆలపించి అందరి నుంచి ప్రశంసలు అందుకు న్నారు. పన్నెండేళ్ళ చంద్రశేఖర్ వేమన, సుమతి శతక పద్యాలను రాగయుక్తంగా ఆలపించి ఆకట్టుకున్నారు. సోమవారం రాత్రి చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గానసభలో మీనాక్షి గ్రూప్ సంస్థ స్థాపకులు సూర్య మీనాక్షి, అధ్యక్షుడు వెంకటేశ్వరరావు స్వాగతం పలికారు. తల్లిదండ్రులను గౌరవించడం, వారు లేకుంటే నిత్యస్మరణ నేటి పిల్లలకు నేర్పాలన్నారు. ఈ కార్యక్రమం తమ అమ్మనాన్నలకు అంకితమిచ్చారు 100వ కార్యక్రమం ఆబాలగోపాలం పేరిట సంగీత, నృత్య, పద్య ఆలపన, వినూత్న వస్త్రధారణ వంటి అంశాలన్నీ వేదికపై చోటు చేసుకున్నాయి. ప్రముఖ గాయకుడు బాలకామేశ్వరరావు, చింతలపాటి సురేశ్‌లతో పాటు మోహిని, అమృతవళి, భవన, శిరీష, జ్యోతిర్మయి తదితరులు సినీగీతాలను గానం చేశారు. సాహితీ, సాంస్కృతిల వినూత్న వస్త్రధారణ, నృత్య సంగీతాలయ సంస్థల బాలల భరతనాట్య ప్రదర్శన ఆకట్టుకున్నాయి.

## క్రీడల పోటీలలో ప్రొఫెసర్ జయశంకర్ విశ్వవిద్యాలయం విద్యార్థినికి కాంస్య పతకం


కాంస్య పతకం సాధించిన విద్యార్థినీ సువర్ణ జాదవ్‌ను రిజిస్ట్రార్ సుధీర్ కుమార్ అభినందిస్తున్న దృశ్యం

మైలార్‌దేవ్‌పల్లి, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త : హార్యానాలోని చౌదరీ చరణ్‌సింగ్ హార్యానా వ్యవసాయ విశ్వ విద్యాలయంలో ఫిబ్రవరి నెల 20 నుంచి 24వ తేదీ వరకు జరిగిన అంతర్ వ్యవసాయ విశ్వ విద్యాలయాల క్రీడల పోటీలలో రాజేం ద్రనగర్‌లోని ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయానికి చెందిన విద్యార్థినీ సువర్ణ జాదవ్ జావెలిన్ త్రో విభాగంలో కాంస్య పతకాన్ని సాధించింది. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో విశ్వ విద్యాలయం రిజిస్ట్రార్ సుధీర్ కుమార్ కాంస్య పతకాన్ని సాధించిన విద్యార్థినీ సువర్ణ జాదవ్‌ను అభినంధించారు. ఈ కార్యక్రమంలో డీన్ సీమ, డిఎస్ఎ డాక్టర్ సత్యనారాయణ, డాక్టర్.యూనివర్శిటి పిడి విద్యాసాగర్, రాజశేఖర్‌రెడ్డితో పాటు పలువురు పాల్గొన్నారు.

## ప్రజల ఆరోగ్యం కోసమే సూపర్‌స్పెషాలిటీ ఆసుపత్రి : ఎమ్మెల్యే



స్థలాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి తదితరులు

**ఎల్.బి.నగర్, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త :** ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని గడ్డిఅన్నారం పండ్ల మార్కెట్లో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మాణానికి శ్రీకారం చుడుతున్నామని ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి పేర్కొన్నారు. కొత్తపేట ఫ్రూట్‌మార్కెట్ స్థలంలో నూతనంగా నిర్మించే టిమ్స్ హాస్పిటల్స్ స్థలంలో సోమవారం ఎమ్మెల్యే పర్యటించారు. ఈ సందర్భంగా సుధీర్‌రెడ్డి మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యమే లక్ష్యంగా సిఎం కేసీఆర్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్స్ నిర్మాణానికి శ్రీకారం చుట్టారన్నారు. అనారోగ్య సమస్యలతో వైద్యం కోసం రాష్ట్రవ్యాప్తంగా నలుమూలల నుంచి వస్తున్న వేలాదిమంది ప్రజల ఆరోగ్య సమస్యల పట్ల ఇక్కడి వస్తున్న నేపథ్యంలో నగరం నలుమూలల సూపర్ స్పెషలిటీ హాస్పిటల్స్ నిర్మిస్తున్నారని తెలిపారు. సుమారు రూ.668కోట్ల వ్యయంతో ఆసుపత్రి నిర్మాణం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న హాస్పిటల్ నిర్మాణ పనుల్లో భాగంగా అనుమతులు చివరిదశలో ఉన్నాయని, ఎల్అండ్‌టీ సంస్థ కార్మికులు ఉండడానికి తాత్కాలికంగా నిర్మిస్తున్న పనులను పరిశీలించామన్నారు.

**అర్థం లేని ప్రతిపక్షాల ఆరోపణలు...** కొన్ని రాజకీయ పార్టీలు తమ స్వార్థ రాజకీయాల కోసం సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ నిర్మాణానికి అడ్డుపడుతూ అవరోధాలు సృష్టిస్తున్నారని ఆరోపించారు. నిర్మాణ స్థలంలో క్రికెట్‌తో పాటు ఇతర కార్యక్రమాలునిర్వహించడం వారిమూర్ఖత్వానికి నిదర్శనమన్నారు. ఎల్బీనగర్ నియోజకవర్గంలో జరిగే అభివృద్ధిని జీర్ణించుకోలేక పోతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాజారెడ్డి, పోలీస్‌అధికారులు పాల్గొన్నారు.

## ఉచిత శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి : హోంమంత్రి



వైద్య శిబిరాన్ని ప్రారంభిస్తున్న హోంమంత్రి మహమూద్ అలీ

**మలక్‌పేట, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త :** ఉచిత వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగంచేసుకోవాలని రాష్ట్ర హోంమంత్రి మహమూద్ అలీ పేర్కొన్నారు. సెంట్రల్ పీస్ అండ్ వెల్ఫేర్ కమిటీ ఈస్ట్, సౌత్ ఈస్ట్ జోన్ అధ్యక్షుడు ఎస్.నారాయణ రెడ్డి ఆధ్వర్యంలో యశోద ఆసుపత్రి సహకారంతో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై హోంమంత్రి మహమూద్ అలీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిఎం కెసిఆర్ రాష్ట్ర ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందిస్తున్నారన్నారు. మెగా ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించడం అభినందనీయమని నారాయణరెడ్డిని కొనియాడారు. అనంతరం ఆయన మాట్లాడుతూ శాంతిభద్రతలు కాపాడటంలో పీస్ కమిటీ సభ్యులు తమ వంతు సేవలు అందిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో కిషన్‌శర్మ, బిఆర్ఎస్ మలక్‌పేట ఇంఛార్జి ఆజం అలీ, శశికాంత్ అగర్వాల్, లాలాజీ, మజారుద్దీన్, చౌకి రవికుమార్, కొమిరెల్లి రాజశేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలు స్నేహభావానికి ప్రతీక : సునీల్



విజేతలకు బహుమతులు ప్రదానం చేస్తున్న సునీల్ తదితరులు

**తుర్కయంజాల్, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త :** క్రీడలు స్నేహభావానికిప్రతీకలని, ఆటగాళ్ల క్రీడాస్ఫూర్తిని చాటాలని పీసీసీ సభ్యులు, కౌన్సిలర్ కాకుమాను సునీల్ అన్నారు. తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధి కమ్మగూడలో నిర్వహించిన అశోక క్రికెట్ కప్ సీజన్ 2 ముగిసింది. మన్నెగూడలో నిర్వహించిన కార్యక్రమంలో విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఆటలతో శారీరక ధృడత్వంతోపాటు మానసిక ప్రశాంతత లభిస్తుందన్నారు. ఆటగాళ్లు క్రీడాస్ఫూర్తితో మెలగాలన్నారు. ఈ కార్యక్రమంలో తుర్కయంజాల్ మున్సిపాలిటీ వైస్ చైర్ పర్సన్ హరిత ధనరాజ్ గౌడ్, కౌన్సిలర్లు నారని కవిత శేఖర్ గౌడ్, మేతరి అనురాధ దర్శన్, కదారి శ్రీలత అనిల్ కుమార్, నాయకులు రాగ్యానాయక్ తదితరులు పాల్గొన్నారు.

## కుక్కల పట్ల అప్రమత్తంగా ఉండాలి



కార్యక్రమంలో మాట్లాడుతున్న నవజీవన్‌రెడ్డి తదితరులు

**హయత్‌నగర్, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త:** వీధికుక్కల పట్ల జాగ్రత్తగా ఉండాలని గుంపులుగా కుక్కలు కనిపిస్తే జీహెచ్ఎంసీ సిబ్బందికి సమాచారం అందించాలని హయత్‌నగర్ సర్కిల్ డీసీ మారుతీదివాకర్, కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి అన్నారు. వీధికుక్కలపట్ల అప్రమత్తంగా వ్యవహరించాల్సిన విషయంపై సోమవారం హయత్‌నగర్‌లోని జడ్పీహెచ్ఎస్‌లో విద్యార్థులకు జీహెచ్ఎంసీ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వీధి కుక్కలను రాళ్లతో కొట్టడం కానీ, చేతులతో ఆడుకోవడం కానీ చేయరాదన్నారు. ముఖ్యంగా కుక్కలు కన్పించగానే పరుగెత్తడం చేయకూడదని సూచించారు. వీధికుక్కలను పట్టుకోవడానికి స్పెషల్ డ్రైవ్ కొనసాగించాలని డీసీని కార్పొరేటర్ కోరారు. కార్యక్రమంలో హెచ్ఎం ఇందిర, నాయకులు ఉగాది ఎల్లప్ప, పీఏ బలరాం పాల్గొన్నారు.

## కుక్కకాటు నివారణపై విద్యార్థులకు అవగాహన



కార్యక్రమంలో పాల్గొన్న ఉపకమిషనర్ హరికృష్ణయ్య

**ఎల్.బి.నగర్, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త :** సరూర్‌నగర్, హయత్‌నగర్ సర్కిల్ పరిధిలోని చైతన్యపురి డివిజన్ మారుతినగర్ రఘునాధ మోడల్ స్కూల్, హయత్‌నగర్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు కుక్కలబెడద వాటి నివారణపై సోమవారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. వీధుల్లో తిరుగుతున్నప్పుడు కుక్కలు కనిపించగానే పరిగెత్తవద్దని, కుక్కలపై కావాలని రాళ్లు విసిరి వాటిని రెచ్చగొట్టొద్దని, తల్లి కుక్కలతో జాగ్రత్తగా ఉండాలని సూచించారు. వీధుల్లో, ఆరుబయట పళ్లెంలో మంచినీరు ఉంచినచొ వాటిని కుక్కలు తాగి వాటికి ఉన్న కోపాన్ని తగ్గించుకుంటాయని తెలిపారు. కుక్కల బెడద ఉన్నవారు టోల్ ఫ్రీ నెంబర్ 04021111111కి ఫోన్ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉప కమిషనర్లు హరికృష్ణయ్య, మారుతిదివాకర్, వెటర్నరీ వైద్యులు, శానిటేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## కంటి వెలుగు కేంద్రాలు ఉపయోగించుకోండి : ఎమ్మెల్యే



కంటి వెలుగు కేంద్రాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే బేతి

**ఉప్పల్, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త :** ప్రభుత్వం ప్రవేశపెట్టిన కంటి వెలుగు పథకం నిరుపేదలకు వరంలాంటిదని ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు సోమవారం రామంతాపూర్ లక్ష్మినారాయణకాలనీ బస్తీ దవాఖానాలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు కేంద్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కంటి వెలుగు ద్వారా పేదలకు ఉచితంగా వైద్య సేవలు అందించడంతోపాటు, కంటి అద్దాలు అందజేస్తున్నామన్నారు. ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో డా.వైశాలి, సూపర్‌వైజర్ బోగ్‌ప్రకాష్, మానస, నాయకులు వెంకటేశ్వరరెడ్డి, గరిక సుధాకర్, ముస్తాక్, కాలనీ సంఘం నేత లుకాస్, మాచర్ల ప్రతిభ తదితరులు పాల్గొన్నారు.

**సిఎం సహాయనిధి చెక్‌లు అందజేత :**
ఉప్పల్ సర్కిల్ పరిధిలో సిఎం సహాయనిధి పథకం కింద మంజూరైన ఎమ్మెల్యే పలువురికి సిఎం సహాయనిధి చెక్‌లు అందజేశారు. పార్వతమ్మకు రూ.2లక్షలు, పుల్లారెడ్డికి రూ.60 వేలు, జయలక్ష్మికి రూ.32 వేల చెక్‌లు అందజేశారు.

## బిజెపి కార్నర్ మీటింగ్ మీటింగ్‌లకు అనూహ్య స్పందన

**మలక్‌పేట, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త :** బిజెపికార్నర్ మీటింగ్ మీటింగ్‌లకు ప్రజలనుండి అనూహ్య స్పందన లభిస్తుందని ఎంపి ధర్మపురి అరవింద్ పేర్కొన్నారు. మూసారాంబాగ్ డివిజన్ ఎస్‌బిఐ ఆఫీసర్స్ కాలనీలో మూసారాంబాగ్ డివిజన్ కార్పొరేటర్ బొక్క భాగ్యలక్ష్మి, భాగ్యనగర్ జిల్లా అధ్యక్షుడు సంరెడ్డి సురేందర్‌రెడ్డి, డివిజన్ అధ్యక్షుడు గౌర విజయ్ కాంత్, వేమూరి రాంకోటేశ్వరరావులతో కలిసి 'ప్రజాగోస- బిజెపి భరోసా' పేరుతో నిర్వహించిన కార్నర్ మీటింగ్‌లో ఎంపి అరవింద్ మాట్లాడుతూ ప్రధాని మోడి సారథ్యంలో దేశం అన్నివిధాలుగా అభివద్ధి చెందుతుందన్నారు. రాష్ట్రంలో బిఆర్ఎస్ కుటుంబ పాలనకు గుణపాఠం చెప్పడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని అన్నారు. ఈ సమావేశంలో రమేష్‌రెడ్డి, సురేందర్, కొండ సంపత్, శశికాంత్, మోహన్‌రెడ్డి, కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## భూగర్భ డ్రైనేజీ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలి

**హయత్‌నగర్, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త:** కాలనీలలో ఉన్న అస్తవ్యస్థ భూగర్భ డ్రైనేజీ సమస్యకు త్వరలోనే శాశ్వత పరిష్కారం చూపుతామని హయత్‌నగర్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్‌రెడ్డి అన్నారు. డివిజన్ పరిధిలోని రాఘవేంద్ర కాలనీలో సోమవారం ఆయన జీహెచ్ఎంసీ అధికారులతో కలిసి పర్యటించారు. కాలనీలో డ్రైనేజీ మ్యాన్‌హోళ్ల నుంచి మురుగునీరు పొంగిపొర్లుతూ కాలనీ రోడ్లపై ప్రవహిస్తోందని తెలిపారు. మురుగునీటి దుర్గంధం వ్యాపించి దోమలు వృద్ధిచెంది వ్యాధులు ప్రబలే అవకాశముందని కాలనీవాసులు కార్పొరేటర్, జీహెచ్ఎంసీ అధికారిని వాహినికి సమస్యను వివరించారు. వెంటనే సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని కార్పొరేటర్ ఆమెను కోరారు.

### బాలాపూర్‌లో బిజెపి స్ట్రీట్ కార్నర్ మీటింగ్

**సరూర్‌నగర్, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త:** బడంగ్‌పేట్ కార్పొరేషన్‌లోని బాలాపూర్‌లో స్థానిక బిసి యూత్ అసోసియేషన్ వద్ద బిజెపి శక్తి కేంద్రం ఇంఛార్జి గుండె నాగార్జున బాబు ఆధ్వర్యంలో స్ట్రీట్ కార్నర్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథులుగా హాజరైన రాష్ట్ర పార్టీ నాయకులు కదారి జంగయ్యయాదవ్, కొలన్ శంకర్‌రెడ్డిలు పార్టీ శ్రేణులకు దిశానిర్దేశనం చేశారు. ఈ కార్యక్రమంలో చెరుకుపల్లి వెంకట్‌రెడ్డి, పోరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, గడ్డం వెంకటేష్, నిమ్మల సునీతశ్రీకాంత్‌గౌడ్, దొడ్డి శ్రీశైలం, కామల్ల కుమార్, నవారు శ్రీనివాస్‌రెడ్డి, చలమారెడ్డి, జోరల ప్రభాకర్, సంజీవరెడ్డిలతో పాటు పలువురు పాల్గొన్నారు.

### ప్రజల దాహార్తిని తీర్చేందుకే చలివేంద్రాలు

**హయత్‌నగర్, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త:** భూపోరాటంలో భాగంగా పెద్దఅంబర్‌పేట మున్సిపాలిటీ కుంట్లూర్ గ్రామం పాపయ్యగూడ రావినారాయణరెడ్డి కాలనీ ఫేజ్-3లో వెలసిన భూక్షేత్రంలో ప్రజలదాహార్తిని తీర్చేందుకు ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని సీపీఐ రాష్ట్రకార్యవర్గ సభ్యులు ఆందోజు రవీంద్రాచారి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ముత్యాల యాదిరెడ్డిలు సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సర్వేనెంబరు 215 నుంచి 224 వరకు గల భూదాన భూముల్లో గుడిసెలు వేసి 37 రోజులు అవుతోందన్నారు. వేలమంది నివాసం ఉంటున్న సదరు భూమిలో ప్రజలకు కనీస వసతులు కల్పించేందుకు అధికారులు చొరవ చూపాలన్నారు. కార్యక్రమంలో నాయకులు సామిడి శేఖర్‌రెడ్డి, అజ్మీర్ హరిసింగ్‌నాయక్, వేణుగోపాలచారి, దాసరి ప్రసాద్, నారాయణ, పుల్లయ్య పాల్గొన్నారు.

### మోడీ నాయకత్వమే శ్రీరామరక్ష: చింతల

**ఎల్.బి.నగర్, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త :** ప్రధాని మోడీ నాయకత్వంతోనే దేశానికి శ్రీరామరక్ష అని బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్రకోశాధికారి చింతల సురేందర్‌యాదవ్ పేర్కొన్నారు. ప్రజాగోస బీజేపీ భరోసా కార్నర్ మీటింగ్ నాగోల్ డివిజన్ ఆనంద్‌నగర్‌లో నిర్వహించి మాట్లాడుతూ బిజెపి బలోపేతం, మోదీ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రతీ ఇంటికి చేరేలా ప్రచారం చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో బద్దం బాలకృష్ణ, ఆనంద్‌కుమార్, నరేందర్ రెడ్డి, వినోద్‌రెడ్డి, చంద్రశేఖర్‌గుప్తా, పద్మరెడ్డి, రాఘవచారి, గీతరెడ్డి, అరుణ, శ్రీనివాస్, ప్రభాకర్ పాల్గొన్నారు.

## ఆయుష్మాన్ భారత్ ఆరోగ్య పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి: అందెల



ఆయుష్మాన్ భారత్ నమోదు పత్రాన్ని అందజేస్తున్న అందెల

**సరూర్‌నగర్, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త:** ప్రధాని నరేంద్రమోడి సారథ్యంలోని కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఆయుష్మాన్ భారత్ ఆరోగ్య పథకాన్ని అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని మహేశ్వరం నియోజకవర్గ బిజెపి ఇంఛార్జి, రాష్ట్ర పార్టీ కార్యవర్గ సభ్యుడు అందెల శ్రీరాములు యాదవ్ పిలుపునిచ్చారు. బడంగ్‌పేట్ కార్పొరేషన్‌లోని 9వ డివిజన్ నాదర్‌గుల్ కార్పొరేటర్ నిమ్మల సునీత శ్రీకాంత్‌గౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆయుష్మాన్ భారత్ లబ్ధిదారుల నమోదు కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ పథకం ద్వారా లబ్ధిదారులు ఏ ప్రైవేటు ఆసుపత్రిలోనైనా రూ.5 లక్షల వరకు ఉచితంగా వైద్య చికిత్సలు చేయించుకోవచ్చన్నారు. బిజెపి ఒత్తిడి చేయడంవల్లే 5సంవత్సరాలతర్వాత ఎట్టకేలకు రాష్ట్రంలో అమలు చేయడానికి కెసిఆర్ ప్రభుత్వం అంగీకరించిందన్నారు. తెల్లరేషన్‌కార్డు ఉన్న ప్రతిఒక్కరూ ఈ పథకానికి అర్హులని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో చెరుకుపల్లి వెంకట్‌రెడ్డి, ఏనుగు రాంరెడ్డి, తోట శ్రీధర్‌రెడ్డి, గూడెపు ఇంద్రసేన, పెత్తుల్ల పుల్లారెడ్డి, ప్రతాప్‌రెడ్డి, తిరుపతి గిరిరాజ్, పోరెడ్డి జగన్మోహన్‌రెడ్డి, పాలుబాయి లక్ష్మణ్, మోహన్‌రెడ్డి, నిమ్మలరవికాంత్‌గౌడ్, గడ్డం శ్రీకాంత్‌రెడ్డి, మంత్రి జ్ఞానేశ్వర్, తోట అరవింద్‌రెడ్డిలతో పాటు పలువురు పాల్గొన్నారు.

## లక్ష్మీనగర్‌కాలనీ అధ్యక్ష కార్యదర్శులుగా వాయుకుమార్, శ్రీధర్‌రాజ్ ఎన్నిక



వాయుకుమార్, శ్రీధర్‌రాజ్‌లను సన్మానిస్తున్న కాలనీవాసులు

**ఎల్.బి.నగర్, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త :** సరూర్‌నగర్ డివిజన్ లక్ష్మీనగర్‌కాలనీ సంక్షేమ సంఘం ఎన్నికలు హోరాహోరీగా జరిగాయి. ఎన్నికలలో అధ్యక్షునిగా ఎస్.వాయుకుమార్, ప్రధానకార్యదర్శిగా మందుల శ్రీధర్‌రాజ్, కోశాధికారిగా బి.నిరంజన్‌రెడ్డి ప్యానెల్ ఘన విజయం సాధించింది. ఎన్నికల అధికారులుగా వెంకట్రావు, నరసింహగుప్తా, పాపిరెడ్డి వ్యవహరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాలనీ సంక్షేమం అభివృద్ధి కోసం కృషి చేస్తున్నందున కాలనీ వాసులు తమకు మద్దతు నుంచి భారీమెజార్టీతో గెలిపించారని తెలిపారు. కాలనీవాసుల నమ్మకానికి అనుగుణంగా కాలనీలోని సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తామని అధ్యక్షకార్యదర్శులు తెలిపారు. త్వరలోనే కాలనీ సమస్యలు పరిష్కారం అయ్యే విధంగా ముందుకు వెళ్తామన్నారు.

## నారాయణ స్కూల్‌లో ఆకట్టుకున్న వైజ్ఞానిక ప్రదర్శన



సైన్స్ ఫేర్‌ను తిలకిస్తున్న కార్పొరేటర్ చేతన తదితరులు

**ఉప్పల్, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త :** విద్యార్థులతో దాగి ఉన్న సృజనాత్మకను వెలికి తీసేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని హబ్సిగూడ డివిజన్ కార్పొరేటర్ కక్కిరేణి చేతన పేర్కొన్నారు. ఈ మేరకు హబ్సిగూడ గణేష్‌నగర్‌లో నారాయణ స్కూల్‌లో విద్యా వైజ్ఞానిక ప్రదర్శనను ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతోపాటు, ఇతర అంశాలపట్ల అవగాహన కల్పించాలని సూచించారు. ఈ సందర్భంగా వైజ్ఞానిక ప్రదర్శనలు తిలకించి విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలపై బిజెపి పోరాటం : ఎన్వీఎస్ఎస్



ప్రజా గోస, బిజెపి భరోసా కార్యక్రమంలో ప్రసంగిస్తున్న మాజీ ఎమ్మెల్యే ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ తదితరులు

**ఉప్పల్, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త :** ఉప్పల్ నియోజకవర్గంలోని ప్రజా సమస్యలపై బిజెపి పోరాటం చేస్తుందని మాజీ ఎమ్మెల్యే ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ పేర్కొన్నారు. ఈ మేరకు సోమవారం చిలుకానగర్ డివిజన్ బిజెపి శక్తి కేంద్రం ఇంచార్జీ గోనె అంజయ్యఆధ్వర్యంలో ప్రజాగోస, బిజెపి భరోసా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ మాట్లాడుతూ గతంలో తాను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు చేసిన అభివృద్ధి తప్పా ప్రజలకు చేసిందేమి లేదన్నారు. టిఆర్ఎస్ పార్టీ నిరంకుశ పాలనను ప్రజలు తిప్పికొట్టాలని సూచించారు. పలు ప్రాంతాల్లో రోడ్లు, డ్రైనేజీవ్యవస్థ అధ్వాన్నంగాఉందని, కేంద్ర ప్రభుత్వ పథకాలు అమలు చేయకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని విమర్శించారు. పేదలకు డబుల్ బెడ్‌రూమ్‌లు ఇస్తామని హామీ ఇచ్చి అమలు చేయడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు శ్రీనివాసాచారి, డివిజన్ అధ్యక్షుడు గోనె శ్రీకాంత్ ముదిరాజ్ పలువురు స్థానికులు, పార్టీ నేతలు పాల్గొన్నారు.

### నేడు సర్వే ఆఫ్ ఇండియాలో ఓపెన్ డే

**ఉప్పల్, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త :** ఉప్పల్ సర్వే ఆఫ్ ఇండియాలో ఓపెన్ డే కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు సర్వే ఆఫ్ ఇండియా అధికారులు తెలిపారు. జాతీయ సైన్స్‌డే సందర్భంగా పాఠశాల విద్యార్థులకు సర్వే ఆఫ్ ఇండియాలో పరికరాలను ప్రదర్శిస్తారని తెలిపారు. ఉదయం 9 గంటలకు ఈ ప్రదర్శనలు ప్రారంభం అవుతాయని, ప్రతి ఒక్కరు వీటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## రాబోయే ఎన్నికల్లో బిఆర్ఎస్ 20 సీట్లకే పరిమితం: ఎంపి అరవింద్



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపి ధర్మపురి అరవింద్

**సైదాబాద్, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త:** రాబోయే ఎన్నికల్లో బిఆర్ఎస్‌కు 20సీట్ల కంటే ఎక్కువ రావని నిజామాబాద్ పార్లమెంటు సభ్యుడు ధర్మపురి అరవింద్ అన్నారు. ఐఎస్ సదన్ డివిజన్ వినయ్‌నగర్ కాలనీలో జరిగిన ప్రజాగోస-బిజెపి భరోసా కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపి అరవింద్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా బిజెపి స్ట్రీట్ కార్నర్ మీటింగ్‌లకు ప్రజల నుంచి అద్భుత స్పందన లభిస్తుందన్నారు. నేడు ప్రపంచంలోని దేశాలన్ని భారతదేశం వైపు, నరేంద్రమోడి వైపు చూస్తున్నాయన్నారు. రాబోయే ఎన్నికల్లో దేశంలో 350కు పైగా సీట్లలో బిజెపి ఘన విజయం సాధిస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. సిఎం కెసిఆర్ తెలంగాణా అభివృద్ధిని గాలికి వదిలేసి కుటుంబ సభ్యులను కాపాడుకోవడంలో నిమగ్నమై ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ జంగం శ్వేత మధుకర్‌రెడ్డి, భాగ్యనగర్ జిల్లా బిజెపి అధ్యక్షుడు సంరెడ్డి సురేందర్‌రెడ్డి, నాయకులు వీరేందర్‌బాబు, శక్తి కేంద్ర ఇంఛార్జిలు, బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా సేవాలాల్ మహరాజ్ జయంతి



సేవాలాల్ మహరాజ్ జయంతి ఉత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యేలు కిషన్‌రెడ్డి, సుధీర్‌రెడ్డి తదితరులు

**తుర్కయంజాల్, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త :** గిరిజనుల ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్ మహారాజ్ చూపిన మార్గంలో ప్రతి ఒక్కరూ నడవాలని ఎమ్మెల్యేలు మంచిరెడ్డి కిషన్‌రెడ్డి, దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి అన్నారు. తుర్కయంజాల్ మునిసిపాలిటీ ఇంజాపూర్, మునగనూర్‌లో సేవాలాల్ మహారాజ్ జయంతిని మహాభోగ్ భండారో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా విచ్చేసిన ఎమ్మెల్యేలు మంచిరెడ్డి కిషన్ రెడ్డి, దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి, సినీ నటులు సుమన్ పాల్గొని పూజలు నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ గిరిజనులు ఐక్యంగా ఉండి, అభివృద్ధిలో మరింత పురోగతి సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ వైస్ చైర్మన్ కొత్తకుర్మ సత్తయ్య, నాయకులు నోముల కృష్ణ గౌడ్, కందాడ లక్ష్మారెడ్డి, వేముల అమరేందర్‌రెడ్డి, కౌన్సిలర్లు స్వాతి అమరేందర్‌రెడ్డి, సంగీత మోహన్‌గుప్తా, కళ్యాణ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## అయుష్మాన్ భారత్‌తో పేదలకు వైద్య సేవలు : కార్పొరేటర్ శ్రీవాణి



అయుస్మాన్ భారత్ గురించి వివరిస్తున్న కార్పొరేటర్ శ్రీవాణి

**రామంతాపూర్, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త :** కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన అయుస్మాన్ భారత్ పథకం ద్వారా నిరుపేదలకు ఉచితంగా ఆరోగ్య సేవలు అందించేందుకు వీలు ఉంటుందని రామంతాపూర్ డివిజన్ కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్రావ్ పేర్కొన్నారు. ఈ మేరకు సోమవారం రామంతాపూర్‌లో ఒబిసి మోర్చ అధ్యక్షుడు వేముల తిరుపతయ్య ఆధ్వర్యంలో అయుస్మాన్ భారత్ పథకం గురించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆమె పాల్గొని ప్రసంగించారు. అయుస్మాన్ భారత్ ద్వారా పేదలకు ఉచితంగా ఆరోగ్య భీమా అందుతుందని, ప్రతి ఒక్కరు ఈ పథకానికి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ప్రమాద భీమాతో రూ.5లక్షల వరకు ఉచితంగా చికిత్సలు పొందవచ్చన్నారు. గాంధీనగర్, శ్రీరామకాలనీ, జనప్రియ తదితర ప్రాంతాల్లోని ప్రజలకు కార్డులు అందజేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో బిజెపి నాయకులు నిరంజన్‌గౌడ్, పడిగం నగేష్, శ్రీనివాస్, కాలనీవాసులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో రాబోయేది బిజెపి సర్కారే : తూళ్ళ వీరేందర్‌గౌడ్

**సరూర్‌నగర్, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త:** తెలంగాణలో రాబోయేది బిజెపి ప్రభుత్వమేనని రాష్ట్ర బిజెపి అధికార ప్రతినిధి తూళ్ళ వీరేందర్‌గౌడ్ అన్నారు. ప్రజా గోస బిజెపి భరోసా కార్యక్రమంలో భాగంగా బడంగ్‌పేట్ కార్పొరేషన్‌లోని అల్మాస్‌గూడ 3వ డివిజన్ బూత్‌ల శక్తి కేంద్రం ఇంఛార్జి, బిజెవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రామిడి శూరకర్ణారెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్ట్రీట్ కార్నర్ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇక బిఆర్ఎస్ రాష్ట్రంలో తొమ్మిది నెలలే అధికారంలో ఉంటుందనీ ఆ తర్వాత వచ్చే బిజెపి పాలనలో కబ్జాలకు పాల్పడిన వారిపై చర్యలు ఉంటాయన్నారు. కార్పొరేటర్ రామిడి మాధురీ వీరకర్ణారెడ్డి మాట్లాడుతూ తమ డివిజన్‌లో మంత్రి కెటిఆర్ ప్రారంభించిన పనులను ఇంకా పూర్తి చేయలేదనీ వారంలో పనులు ప్రారంభం కాకుంటే పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో రామిడి వీరకర్ణారెడ్డి, మహేందర్‌రెడ్డి, శివరాంరెడ్డి, రవితేజ, వెంకటేష్, విఘ్నేష్, మల్లేష్ యాదవ్, శ్రీకాంత్‌రెడ్డి, రవికాంత్, శ్రీకంత, శశివర్ధన్‌రెడ్డి, పార్టీ శ్రేణులు, స్థానికులు పాల్గొన్నారు.

### హాత్‌సే హాత్‌జోడో యాత్రను విజయవంతం చేయాలి: జైపాల్‌రెడ్డి

**హయత్‌నగర్, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త:** ఏఐసీసీ పిలుపు మేరకు టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి ఆదేశాల అనుసారం కాంగ్రెస్ పార్టీ ఇబ్రహీంపట్నం నియోజకవర్గం నాయకులు మల్‌రెడ్డి రంగారెడ్డి నాయకత్వంలో ఈనెల 28న పెద్ద అంబర్‌పేట మున్సిపాలిటీ పరిధిలో హాత్‌సే హాత్‌జోడో కార్యక్రమం నిర్వహించనున్నట్లు మున్సిపాలిటీ కమిటీ పార్టీ అధ్యక్షుడు కొత్తపల్లి జైపాల్‌రెడ్డి తెలిపారు. సాయంత్రం 4 గంటలకు ప్రారంభమయ్యే కార్యక్రమంలో మున్సిపాలిటీ పరిధిలోని కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొని యాత్రను విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## మల్లాపూర్ డివిజన్ సమగ్రాభివృద్ధికి కృషి : కార్పొరేటర్ పన్నాల



అభివృద్ధి పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ దేవేందర్‌రెడ్డి

**నాచారం, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త:** మల్లాపూర్ డివిజన్ సమగ్రాభివృద్ధికి కృషి చేస్తున్నామని కార్పొరేటర్ పన్నాల దేవేందర్‌రెడ్డి పేర్కొన్నారు. శక్తిసాయినగర్‌కాలనీ, మల్లికార్జున్‌నగర్‌లో ఇటీవల నూతనంగా ప్రారంభించిన సీసీ రోడ్డు పనులను కార్పొరేటర్ అధికారులతో కలిసి పరిశీలించారు. అదేవిదంగా వారు భవానినగర్, గ్రాన్ హిల్స్ కాలనీల్లో పర్యటించారు. స్థానికులు కుక్కల బెడద అధికంగా ఉందని ఆయనకు ఫిర్యాదు చేశారు. స్థానిక సమస్యల పరిష్కారం కోసం అధికారులు నిరంతరం పరిష్కరించేవిదంగా చూడాలని కార్పొరేటర్ సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఈ.శ్రవంతి, రామారావు, నాయకులు ఎస్వి.శ్రీనివాస్, పైళ్ల ప్రవీన్, చిగుళ్ల మల్లేష్, శ్రీనివాస్ రెడ్డి, విశ్వనాథ్, కుంటి కృష్ణ, ఇస్మాయిల్ తదితరులు పాల్గొన్నారు.

### కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యం : చెకోలేకార్



కార్పొరేటర్ విజయారెడ్డితో కలిసి పర్యటిస్తున్న చెకోలేకార్

**మలక్‌పేట, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త :** కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యమని టిపిసిసి ప్రధాన కార్యదర్శి చెకోలేకార్ శ్రీనివాస్ పేర్కొన్నారు. హత్ సే జోడో యాత్ర ఖైరతాబాద్, నాంపల్లి అసెంబ్లీ నియోజకవర్గాల ఇంఛార్జిగా నియమితులైన చెకోలేకార్ శ్రీనివాస్ డివిజన్ కార్పొరేటర్ పి.విజయారెడ్డితో కలిసి ఖైరతాబాద్, బంజారాహిల్స్, శ్రీరాంనగర్ తదితర ప్రాంతాల్లో పర్యటించి కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇవ్వాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద బడుగు బలహీన వర్గాల సంక్షేమంకోసం కాంగ్రెస్‌పార్టీ ఎంతో కృషి చేసిందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సంక్షేమాన్ని విస్మరించిందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## శాంతినికేతన్ వికలాంగుల ఆశ్రమానికి చేయూత



విరాళాన్ని అందజేస్తున్న నిరీక్షణరావు ఇతర అధికారులు

**వనస్థలిపురం, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త :** కార్పొరేట్ సంస్థలు నిర్వహించే సామాజిక సేవల్లో భాగంగా బ్యాంక్ బరోడా ఆబిడ్స్ సర్వీస్ బ్రాంచ్ వారు వనస్థలిపురం శాంతినికేతన్ మానసిక వికలాంగుల ఆశ్రమానికి అవసరమయ్యే ఫర్నీచర్‌కు కొనుగోలు చేసి అందించడానికి బ్రాంచ్ చీఫ్ మేనేజర్ నిరీక్షణరావు ఆశ్రమ డైరెక్టర్ బాలేశ్వర్‌ను సన్మానించి రూ. 15 వేలు విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా నిరీక్షణరావు మాట్లాడుతూ బ్యాంక్ బరోడా స్థాపించి 115 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా జోనల్ మేనేజర్ మన్‌మోహన్ గుప్త, రీజినల్ మేనేజర్ ఆర్.శ్రీనివాస్‌గారి సహకారంతో ఈ సేవా కార్యక్రమం నిర్వహించడం జరిగిందని తెలిపారు.

## అసలైన లబ్ధిదారులకు ఇండ్లు కేటాయించాలి



అధికారులకు వినతిపత్రం అందజేస్తున్న లబ్దిదారులు

**సైదాబాద్, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త:** నందనవనంలో జెఎన్ఎన్‌యుఆర్ఎం ద్వారా నిర్మించిన ఇండ్లను కబ్జాదారుల నుంచి అసలైన లబ్దిదారులకు అందజేయాలని కోరుతూ అడిషనల్ కలెక్టర్ తిరుపతిరావుకు వినతిపత్రం అందజేసినట్లు లబ్దిదారులు శ్రీనివాస్‌యాదవ్, మేరా స్వామి, జోగు రమేష్, స్వామినాథ్, రవికుమార్‌లు తెలిపారు. హౌజింగ్ అధికారులు. పోలీసు, రెవిన్యూ అధికారులతో ఇప్పటికే ఎమ్మెల్యే సమావేశం నిర్వహించి ఫేజ్-3లోని ఇండ్లను కబ్జా చేసిన వారిని ఖాళీచేయించి అసలైనవారికి ఇండ్లను అప్పగించాలని నిర్ణయం తీసుకోవడం జరిగిందని, దీనికి అనుగుణంగా అసలైన లబ్దిదారులకు ఇండ్లను ఇప్పించాలని కలెక్టర్ కార్యాలయంలో వినతిపత్రం అందజేయడం జరిగిందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు లబ్దిదారులు పాల్గొన్నారు.

## బడంగ్‌పేట్‌లో ఆర్టీసి బస్సు నూతన సర్వీసు ప్రారంభం



బస్సు సర్వీసును ప్రారంభించిన భీమిడి స్వప్నజంగారెడ్డి

**సరూర్‌నగర్, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త:** బడంగ్‌పేట్ కార్పొరేషన్‌లోని 30వడివిజన్ సుమ ప్యారడైజ్ నుండి సికింద్రాబాద్ వరకు ఆర్టీసి ప్రయాణికుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన నూతన బస్సు సర్వీసు సోమవారం ప్రారంభమైంది. ఈ సందర్భంగా కాలనీలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డివిజన్ కార్పొరేటర్ భీమిడి స్వప్న జంగారెడ్డి కాలనీ సంక్షేమ సంఘాల వారితో కలిసి బస్సుకు పూజ చేసి ప్రారంభించారు. కార్యక్రమంలో కాలనీ సంక్షేమ సంఘాల ప్రతినిధులు జగన్ నాయక్, రామచంద్రారెడ్డి, మహేష్, నారాయణచారి, రాధాకృష్ణ, రమణమూర్తి, అనిత, భవానీ చంద్రకళ, సరోజలతో పాటు కాలనీలవాసులు పాల్గొన్నారు.